




www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 10 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 307 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కాళేశ్వరాలయంలో వైభవంగా కుంభాభిషేకం

హాజరైన మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్



# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

-కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?
-జనాభా దామాషాతో పునర్విభజన చేస్తే
-బిమారు రాష్ట్రాలతోనే కేంద్రంలో సర్కారు
-దక్షిణాది రాష్ట్రాల అవసరం ఉండదు
-ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం
-పునర్విభజనలో రాష్ట్రాల్లో ఉన్న సీట్లను 50%
-పెంచాలి.. దీంతో అన్ని రాష్ట్రాల్లో పెరుగుతాయి
-ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
-ఈ విధానంతో స్థానిక సంస్థలుగా రాష్ట్రాలు
-ప్రధాని మోదీ అసలు ఉద్దేశం అదే
-మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్
-లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి9 (అక్షరం న్యూస్)**
రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చుని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు.

మిగతా 2లో..

## దండకారణ్యంలో ఎన్‌కౌంటర్..

### 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు మృతి



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 09:**

చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు భద్రత సిబ్బంది సైతం మరణించారు. ఆదివారం.. బీజాపూర్ జిల్లాల్లోని ఇంద్రావతి జాతీయ పార్క్ సమీపంలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో దాదాపు ఐదు గంటల పాటు ఇరు వైపులా హోరా హోరీ కాల్పులు జరిగాయి. అనంతరం ఘటన స్థలంలో 31 మావోయిస్టుల మృత దేహాలను భద్రత సిబ్బంది గుర్తించారు. అలాగే సంఘటన స్థలంలో ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో వివిధ ప్రాంతాల్లో.. పలు సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 81 మంది మావోయిస్టులు మరణించారు. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు భద్రతా సిబ్బంది.. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్‌తోపాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన వారని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. వీరిని ఆసుపత్రికి తరలించామన్నారు. అయితే వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించామని ఐజీ సుందర్ రాజ్ చెప్పారు.

మిగతా 2లో..

## సుప్రీం తీర్పును శిరసావహిస్తా

### ఉప ఎన్నిక వస్తే.. పోటీ చేసి గెలుస్తా: కడియం



**హన్మకొండ, ఫిబ్రవరి9 (అక్షరం న్యూస్)**
సుప్రీం తీర్పును శిరసావహిస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అవసరమైతే ఉపఎన్నికను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో కడియం మీడియాతో మాట్లాడుతూ ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత బీఆర్‌ఎసకు లేదన్నారు. "పదేళ్లలో బీఆర్‌ఎస్ 36మంది ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకోలేదా? వారిలో మంత్రులైన వారు లేరా..? పార్టీకి రాజీనామా చేయకుండా వారు చేరలేదా..?" అని ప్రశ్నించారు. నియోజకర్గ అభివృద్ధే లక్ష్యంగా తాను కాంగ్రెసలో చేరానని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే కేటీఆర్ సంబరపడుతున్నారని, ఆప్ ఓటమికి బీఆర్‌ఎస్ ప్రధాన కారణమని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్, కవిత జైలుకు వెళ్లారని, ఫలితంగా ఆప్ దారుణంగా ఓడిపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు కడియం పూర్తి మద్దతును ప్రకటించారు.

మిగతా 2లో..

## మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ రాజీనామా


**రాష్ట్రంలో రెండేళ్లుగా జాతుల మధ్య సంఘర్షణ**
**హింసను బీరెన్ స్వయంగా ప్రేరేపించారంటూ**
**తాజాగా ఓ ఆడియో విడుదల.. సుప్రీం విచారణ**
**సర్కారుపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన కాంగ్రెస్**
**అసెంబ్లీ స్పీకర్‌తోనూ బీరెన్‌కు పొసగని వైనం**
**బీజేపీలో 12 మంది ఎమ్మెల్యేల వ్యతిరేకత**

ఇంఫాల్, ఫిబ్రవరి 9: మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణలను ఆయన ప్రేరేపించినట్లు లీకైన ఆడియోలోని గొంతుకు ఆయన గొంతుకు 93% సారూప్యత ఉందని ట్రూత్ ల్యాబ్స్ నివేదిక ఇచ్చింది. ఆడియో లీక్ అంశంపై కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా విచారణ జరుగుతోంది. మరోవైపు బీరెన్‌పై అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ సిద్ధమైంది. సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. 12 మంది సొంత ఎమ్మెల్యేలే ఆయనకు వ్యతిరేకంగా ఉండడంతో పాటు మరో ఆరుగురు కూడా ఆయనపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అలాగే ఆయనకు, స్పీకర్‌కు పడటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో బీరెన్‌సింగ్.. బీజేపీ సీనియర్ నాయకులను



## స్థానిక సంస్థల ఎన్నికలలో నోటా

**హైదరాబాద్, ఫిబ్రవరి9 (అక్షరం న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలకు చెక్ పెట్టిందట ఎన్నికల సంఘం. స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలు చేయాలన్న సర్కారుకి షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం. ఏకగ్రీవాలకు ఎన్నికల సంఘం చెక్ పెడుతూ.. నోటాతో పోటీ పెట్టనుందట ఎన్నికల సంఘం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైనా నోటాను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఈనెల 12న రాజకీయ పార్టీలతో చర్చించనుంది. అయితే పార్టీలు ఓకే చెప్పినా ప్రభుత్వం దీనికి అంగీకరిస్తుందా అనేది చూడాల్సి ఉందని అంటున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



## కొడుకుని కొట్టి చంపిన తండ్రి

**-బాలుడి తల్లి ఫిర్యాదు.. తండ్రి పరారీ -భువనగిరి జిల్లా ఆరెగూడెంలో ఘటన**

**చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**
మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన తండ్రి.. పాఠశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వచ్చిన కొడుకుని చావగొట్టాడు. భార్య వేడుకున్నా వినకుండా రెచ్చిపోయి చివరికి పిల్లాడి ఛాతీపై తన్నాడు. ఆ దెబ్బలకు ఆ బాలుడు ప్రాణం వదలగా.. కొడుకు అనారోగ్యంతో చనిపోయాడని నమ్మించి చేతులు కడుక్కునేందుకు విశ్వప్రయత్నం చేశాడా తండ్రి..!! యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట సైదులు.. భార్య నాగమణి, ముగ్గురు కుమారులతో కలిసి చౌటుప్పల్‌లో నివాసముంటున్నాడు. సైదులు చిన్నకొడుకు భాను (14) చౌటుప్పల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం నిర్వహించిన వీడ్కోలు(ఫేర్‌వెల్) వేడుకలో పాల్గొన్న భాను.. రాత్రి ఏడు గంటల తర్వాత ఇంటికి వచ్చాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న సైదులు..



# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50% సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలపై పెత్తనానికి యత్నం

రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

పీవీపై బీజేపీ వాట్సాప్ వర్సిటీ ప్రచారం

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హోంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్‌కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు.

ప్రజలు మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదు

ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీ య, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు. "ప్రజలు తమ ఓటు వృథా కావొద్దని భావిస్తున్నారు. దాంతో.. రెండు పార్టీల మధ్యే ఎన్నికలు కేంద్రీకృతమవుతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎసకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారం చేసినా.. బీజేపీకి 13% ఓట్లే వచ్చాయి. నిజానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసకు డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. అధికారంలోకి వచ్చింది" అని చెప్పారు. ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందని రేవంత్ అభిప్రాయపడ్డారు. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోదీ పేరుతో ఓట్లడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి పేరుతో ఓట్లడిగితే.. ఓటర్లు అగ్రకులాన్ని చూస్తారు. తాము బీసీలమని, రేవంత్‌కు ఎందుకేయాలని అడుగుతారు. అదే సోని యా పేరుతో ఓట్లడిగితే.. కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం" అని వివరించారు.

ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీనే లక్ష్యం

తెలంగాణ జీఎస్‌డీపీ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామన్నారు. "తెలంగాణ రా ష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెకార్ట్స్‌తో 100% నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందులో ఏఐ సిటీ ఉంటుంది. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ నిర్మిస్తున్నాం. దావోసలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టాం. మూసీ ఒడ్డున 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నాం. మాకు తీరప్రాంతం లేదు. అందుకే.. డ్రైపోర్టులను నిర్మిస్తాం. వాటిని ఏపీలోని సీపోర్టులతో లింక్ చేస్తాం. హైదరాబాద్ వృద్ధి చెందితే.. తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. రీజనల్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రైల్వేను నిర్మించాలని నిర్ణయించాం. ఇటీవల ఎనర్జీ పాలసీని తీసుకొచ్చి, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో తెలంగాణ తొలిస్థానంలో ఉంది. 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీగా మారుస్తున్నాం. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందంజలో ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినం!

సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దాన్ని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపైనా తీర్మానం చేశామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే ప్రకారం అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, గ్లోబల్ ఏఐ యూసేజ్ నివేదిక ప్రకారం ఏఐలో తామే మొదటి స్థానంలో ఉన్నామని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ టాప్‌లో ఉందని, 2035 కల్లా తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారితే.. అది దేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని ఆయన ప్రశ్నించారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ పూజారిపై దాడి..

**రంగారెడ్డి, ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ కుటుంబంపై దాడి జరిగింది. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు హిందూ సంస్థ పేరుతో పూజారి ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసినట్లు ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగరాజన్, అతని కుమారుడిపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన జరిగి మూడ్రోజులు కాగా తాజాగా వెలుగులోకి వచ్చింది.

అసలేం జరిగిందంటే..

వీసా బాలాజీ టెంపుల్‌గా పేరున్న చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ ప్రధాన అర్చకుడిని చేస్తున్న విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మ్నొయినాబాద్ పరిధిలోని ఆలయానికి సమీపంలోనే అర్చకుడు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. మూడ్రోజుల కిందట పూజా కార్యక్రమాల అనంతరం రంగరాజన్ తన నివాసానికి చేరుకున్నారు. అయితే రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ కొంతమంది వ్యక్తులు పూజారి ఇంటికి వెళ్లారు. వారిని ఇంట్లోకి ఆహ్వానించిన ఆయన మాటలు కలిపారు.

అయితే వచ్చిన వారి ప్రవర్తన, మాట తీరు సరిగా లేకపోవడంతో మద్దతు ఇచ్చేందుకు అర్చకుడు నిరాకరించారు. దీంతో అక్కడే ఉన్న రంగరాజన్ కుమారుడిపై నిందితులు దాడికి పాల్పడ్డారు. అనంతరం రంగరాజన్‌పైనా దాడి చేసి తీవ్రంగా కొట్టారు. కాగా, ఘటనపై ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారితోపాటు సహకరించిన వారినీ పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వీరరాఘవరెడ్డి అనే వ్యక్తే దాడి చేసినట్లు గుర్తించారు. అనంతరం అతనితోపాటు 20 మంది అనుచరులను సైతం అదుపులోకి తీసుకున్నారు.

## దేశంలో కాంగ్రేస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి నమూనాను నమ్మి ఢిల్లీ లో ప్రజలు బీజేపీ ని గెలిపించారని, మాజీ సీఎం కేజ్రీనాల్ అవినీతిని ప్రజలు ఎండగెట్టారని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుపై స్పందించిన ఆమె ఆదివారం మహబూబ్‌నగర్‌లో జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. స్థానిక సంస్థల్లో లబ్ధికోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకోమాట చెబుతుందని, రుణమాఫీ, రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమయ్యిందని డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అటకెక్కాయి..

ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఇస్తామన్న ఆరు గ్యారంటీ పథకాలు అటకెక్కాయని, డీకే అరుణ ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరు మార్చకుంటే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. ప్రధాన ఆవాజ్ యోజన పథకంలో ఆయన ఫోటో లేకుంటే నిధులు ఎందుకిస్తారని ఆమె ప్రశ్నించారు. ఏ పథకాలు అమలు చేయలేక స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం హడావిడి చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్‌ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు అమలవుతాయని అరుణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏడాది గడచినా రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే కేసీఆర్, కేజ్రీవాల్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీజేపీని బలపరచాలని ఆమె పిలుపిచ్చారు. కేంద్రం నిధులు లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్థితే లేదని, బీసీ కులగణనకు బీజేపీ, కేంద్రం వ్యతిరేకం కాదన్నారు. సర్వేలో చిత్తశుద్ధి లోపించిందని, లక్షలాది మంది వివరాలు కులగణనలో నమోదు కాలేదని డీకే అరుణ విమర్శించారు.

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని డీకే అరుణ పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర చేస్తోంది

## ఎంపీ రఘునందన్..

సిద్దిపేట: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన చరిత్రని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇక రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పని కూడా త్వరలో అయిపోతుందని, 14 నెలల రేవంత్ రెడ్డి పాలనలో హామీలేమీ అమలు కాలేదని మండిపడ్డారు. సిద్దిపేట బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ ఇంతవరకూ ప్రకటించలేదు. అన్ని తామేనని చెప్పుకునే ఆరడుగుల పొడుగున్న హరీశ్ రావు.. పక్కనే పదేండ్లు పాలించిన వ్యక్తి ఉన్నా మీ అభ్యర్థి ఎవరంటే చెప్పడం లేదు. మేము లెగిస్తే ఆగమంటారు.. కానీ లేవడం లేదు. బీఆర్ఎస్ వాళ్లవి ఉత్తరకుమార ప్రగల్భాలు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమై తలకాయలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని స్థితి వారిది. వాళ్లు మళ్లీ పోటీకి దిగితే వారెంటో.. మనమేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్‌ది ఇక ముగిసిన అధ్యాయం. ఇప్పుడు తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయి. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ ముక్త భారత్‌కు కేవలం మూడడుగుల దూరంలో ఉన్నాం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. రిటైర్ అయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.8 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకే రిటైర్మెంట్ వయసును మరో నాలుగేళ్లు పెంచే దురాలోచన కాంగ్రెస్ సర్కార్ చేస్తోంది. రేవంత్ సీఎం సీటు నుంచి లెగిస్తే కుర్చీ ఎవరు ఎత్తుకెళ్తారనే పరిస్థితి ఆయనిది. పదకొండేళ్ల మోదీ పాలనలో రూ.2 లక్షలు ఉన్న ఇన్కమ్ ట్యాక్స్ రిలీఫ్‌ను నేడు రూ.12.75 లక్షలకు పెంచుకున్నాం. ఇదీ పేద, మధ్య తరగతి ప్రజల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి" అని చెప్పారు.



# దండకారణ్యంలో ఎన్‌కౌంటర్..

ఇంకోవైపు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతోన్నాయన్నారు. 2026, మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ క్రమంలో మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. అయితే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా తగ్గిపోయాయి.కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతంలో మాత్రం వారి కదలికలు చురుగ్గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు.. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఆ క్రమంలో తరుచూ ఆ రాష్ట్రంలో ఎన్ కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులకు ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో మాంసం దుకాణాలపై కొరడా



**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

ఆదివారం వస్తే ముక్కలేనిదే ముద్ద దిగదు. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్లను కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో కొంతమంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా చెలగాటమాడుతున్నారు. ఇలాంటి వారి షాపులపై జీహెచ్‌ఎంసీ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిబంధనలు పాటించని షాపులను అధికారులు సీజ్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ లేకుండా మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల బృందం ఆదివారం మూసి వేయించారు.

జంటనగరాల్లో ఎక్కువ మంది మాంసం విక్రేతలు అధిక ధరలు వసూలు చేయడం, నాణ్యతగా లేని మాంసాన్ని అమ్ముతూ కొనుగోలు దారులను దోచుకుంటున్నారని ఫిర్యాదులు వస్తుండటంతో జీహెచ్‌ఎంసీ చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లో కల్తీ మాంసం విక్రయాలపై బల్దియా దృష్టి పెట్టింది. రూల్స్ పాటించని నాన్ వెజ్ దుకాణాలపై జీహెచ్‌ఎంసీ సీరియస్ అయింది. 5,730 చికెన్, మటన్, ఫిష్, బీఫ్ షాపులకు బల్దియా నోటీసులు జారీ చేసింది.

అనధికారికంగా 30 వేలకు పైగా మాంసం దుకాణాలను జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. జీహెచ్‌ఎంసీ ట్రేడ్ లైసెన్సులు లేకుండానే చికెన్, మటన్ షాపులను నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. అపరిశుభ్రత మధ్య నాన్ వెజ్ షాపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాంసం కుళ్లి రోజుల తరబడి నిల్వ ఉంచిన చికెన్, మటన్ విక్రయిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. జీహెచ్‌ఎంసీ స్టాంపు లేని మటన్‌ను ప్రజలకు విక్రయిస్తున్నారని అన్నారు. నోటీసులు ఇచ్చిన పద్ధతి మార్చుకోకపోతే మాంసం దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ చర్యలు చేపట్టింది.

## మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ రాజీనామా

కలిసిన తర్వాత ఆదివారం తన రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించారు. అయితే, తదుపరి ఏర్పాట్లు జరిగేదాకా సీఎంగా కొనసాగాలని బీరెన్‌సింగ్‌ను గవర్నర్ కోరారు.

రెండేళ్లుగా అల్లర్లు

మణిపూర్‌లో రెండేళ్లుగా మైతేయి కుకీల మధ్య హింస చెలరేగుతూనే ఉంది. అందులో వందలాది మంది మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అయితే అల్లర్లలో మైతేయిలను బీరెన్ సింగ్ ప్రేరేపిస్తున్నట్లు డిసెంబరులో ఓ ఆడియో లీకయింది. అందులో.. "ప్రభుత్వ కార్యాలయ్యాల్లోని ఆయుధాలను లూటీ చేసేందుకు మైతేయిలకు అవకాశమివ్వండి" అని ఆయన ఆదేశించినట్లు ఉంది. ఆ ఆడియోలోని గొంతుకు బీరెన్ సింగ్ గొంతుకు 93% సారూప్యత ఉన్నట్లు హైదరాబాద్‌లోని ట్రూత్ ల్యాబ్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను సుప్రీం కోర్టును సమర్పించి, బీరెన్‌పై తగు చర్యలు తీసుకోవాలని కుకీ సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోరారు. అయితే కేంద్రం, మణిపూర్ సర్కార్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసును మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన పేర్కొనగా దీనిపై తదుపరి విచారణలో నిర్ణయం తీసుకుంటాని సుప్రీం తెలిపింది. ఈ ఆడియోపై కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రాజీనామాకు ముందు అమిత్‌తో భేటీ

రాజీనామా ముందు బీరెన్ సింగ్ కేంద్ర మంత్రి అమిత్ షాను కలిశారు. ఆదివారం ఉదయం ఢిల్లీకి వెళ్లి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, షాలతో భేటీ అయ్యారు. సాయంత్రం ఇంఫాల్‌కు వచ్చి రాజ్ భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భళ్లాకు తన రాజీనామా లేఖ సమర్పించారు. బీరెన్ సింగ్ రాజీనామా నేపథ్యంలో సోమవారం ప్రారంభం కావాల్సిన అసెంబ్లీ సమావేశాలను గవర్నర్ అజయ్ కుమార్ భళ్లా రద్దు చేశారు.

ఇప్పటికే ఆలస్యమైంది: కాంగ్రెస్

బీరెన్ సింగ్ రాజీనామా ఇప్పటికే ఆలస్యమైందని కాంగ్రెస్ పేర్కొంది. బీరెన్ రాజీనామాపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ మాట్లాడుతూ.. తమ పార్టీ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైందని, పరిస్థితి గ్రహించిన బీరెన్ వెంటనే రాజీనామా చేశారని అన్నారు. తరచూ ప్రయాణాలు చేసే మోదీ మణిపూర్ ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నామని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## కొడుకుని కొట్టి చంపిన తండ్రి

ఇంటికి ఎందుకు ఆలస్యంగా వచ్చావని ప్రశ్నిస్తూ భాను ను చితకబాదాడు. ఆవేశంలో ఛాతీపై తన్నా డు. దీంతో భాను కుప్పకూలిపోయినా సైదు లు ఆగలేదు. కుమారుడిని కొట్టవద్దని భార్య వేడుకున్నా దాడి ఆపలేదు. భాను అపస్మారకస్థితిలోకి వెళ్లిపోగా.. కాస్త తేరుకున్న సైదులు...రాత్రి కొడుకుని చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు భాను అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు.కొడుకు చావుని సాధారణ మృతిగా చిత్రీకరించేందుకు సైదులు తీవ్ర ప్రయత్నమే చేశాడు. తన కొడుకు అనారోగ్యంతో కుప్పకూలాడని వైద్యులకు లిఖితపూర్వకంగా సమాచారమిచ్చి భాను మృతదేహాన్ని స్వగ్రామం ఆరెగూడేనికి తరలించాడు. భార్యను బెదిరించి.. కొడు కు మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఆదివారం ఉదయం శ్మశానవాటికకు తరలించాడు. అయితే, గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను అడ్డుకుని భాను మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. అయితే, కొడుకు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తీసుకెళ్లకుండా చేసేందుకు సైదులు.. పోలీసులతో వాగ్వాదానికి దిగి విఫలయత్నం చేశాడు. అనంతరం సైదులు పరారయ్యాడు. పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులు భాను మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు. సైదులు భార్య నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## కాళేశ్వరాలయంలో వైభవంగా కుంభాభిషేకం

మహదేవపూర్, ఫిబ్రవరి 9 : దక్షిణ కాశీగా పేరుగాంచిన భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ప్రాచీన పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులుగా కనులపండువగా సాగిన ఈ వేడుక ఆదివారం ముగిసింది. చివరి రోజు మహా క్రతువును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తుని తపోవన పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రధాన ఘట్టం జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రు లు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరు కాగా, వారికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కాళేశ్వర ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం 43 ఏళ్ల తర్వాత నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభామేళా జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరంలో త్రివేణి సంగమంలో ఈ మహోత్సవం 3 రోజులపాటు జరిగింది. ఈ నేపథ్యంలో వివిధ ప్రాం తాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి... త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

### -రామకృష్ణ సేవా సమితి వారిచే ఘన సన్మానం
### -సన్మానం చేసిన ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు

**చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 10( అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉడుత శంకరయ్య కొద్ది రోజుల క్రితం పదవీ విరమణ చేయగా చొప్పదండి రామకృష్ణ సేవా సమితి వారు ఆదివారం రోజున చొప్పదండి పట్టణం లోని వైశ్య భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉడుత శంకరయ్య గూర్చి మాట్లాడుతూ2001లో డీఎస్సీ లో ఎంపికై ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరి, ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకిత భావంతో గత 23 సంవత్సరాలనుండి సేవలను అందించి జనవరి 31 వ తేదీన శంకరపట్నం మండలం ఆముదాలపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల లో పదవీ విరమణ చేసినందును అతని సేవను గుర్తిస్తూ, అలాగే చొప్పదండి పట్టణం లో రామకృష్ణ సేవా సమితి లో చురుకైన పాత్రను పోశిస్తూ, పలువురు నిరుపేదల అంత్యక్రియలకు సహాయం చేసి తన ఔదార్యాన్ని ప్రకటించి, ఎన్నో రకాలుగా రామ కృష్ణ సేవా సమితి వారు చేస్తున్న కార్యకలాపాలకి ఎంతో సహాయ సహకారము అందిస్తూ, అలాగే ఇంకా తను సొంతంగా కూడా ఎంతో మందికి, ఆర్థికంగా, ఇతరత్రా సహాయం చేసిన ఉడుత శంకరయ్య కి తమ రామకృష్ణ సేవా సమితి తరపున సన్మానం చేయటం ఆనందముగా ఉందని అన్నారు. అలాగే ఆయన శ్రేయోభిలాషులు, పట్టణం వాసులు మాట్లాడుతూ శంకరయ్య ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించక ముందు కూడా విద్యార్థులకి ఎంతో సేవ చేసాడని అన్నారు. ఉపాధ్యాయ మిత్రులు, చొప్పదండి పట్టణం లోని మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు కూడా ఉడుత శంకరయ్య ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంకి చొప్పదండి పట్టణానికి చెందిన పెద్దపెల్లి ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్న బొద్దుల గంగయ్య కూడా హాజరు అయి శంకరయ్య ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల



కనుకయ్య, చెట్ల రాంకిషన్, బొల్లం ప్రవీణ్, ఏముండ్ల శంకర్, కొల్లూరి ఆనందం, మహేషుని మల్లేశం, ఎస్విజెసి జూనియర్ కళాశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ, ఆడెపు రాజు, ఆదేవు సురేష్, సామల లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయా మిత్రులు, చొప్పదండి పట్టణలోని మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

# 2003-04 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

### -జడ్పీఎచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణం లోని జడ్పీఎచ్ఎస్ హైస్కూల్ 2003-04 10 తరగతి బ్యాచ్ 21 సంవత్సరాల తర్వాత కలయిక ఎంతో ప్రేమతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఇట్టి సమావేశానికి ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం హాజరు అయి ఒకరికి ఒకరు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని తర్వాత గత కాలం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మిత్రులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా కబుర్లు చెప్పుకుంటూ ఎంజాయ్ చేస్తూ విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు విందులో పాల్గొన్నారు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ...

### మొదలైన ఎన్నికల హడావుడి
### ఆశావాహుల ఆనందానికి అంతే లేదు.

**పెద్దపల్లి జిల్లా /ముత్తారం/ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్ ):**

స్థానిక సమరానికి సైరన్ మోగింది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ తేదీలు విడుదల చేయడంతో గ్రామాలలో ఎన్నికల హడావుడి మొదలై ఆశావాహులు అలజడి మొదలైంది. టికెట్టు ఎవరికి వస్తుందోనని, ఎవరు గెలిచి గ్రామ సర్పంచిగా ఎన్నిక కాబడతారోరని రచ్చబండల దగ్గర రచ్చ మొదలైంది. పాత రిజర్వేషన్లు ఉంటాయా కొత్త రిజర్వేషన్లు వస్తాయా మార్పుల చేర్పులతో మాకు వస్తదంటే మాకు వస్తదని ఆశావాహులు ఎవరికి వారే గ్రామాలలో దావతులు నిర్వహిస్తున్నారు. ఓటర్లని ఎలా మభ్య పెట్టాలో, ఏం చేసి తమ వైపుకు తిప్పుకోవాలనే విషయాలపై ఇప్పటి నుండి ఫోకస్ పెట్టారు. సర్పంచ్, ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లపై ఏ విధంగా ఉంటాయో? రిజర్వేషన్లు ఎవరికి వస్తాయో? ఎవరి రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో పరీక్షించకోబోతున్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎక్కడ నలుగురు కలిసిన రిజర్వేషన్ల పైనే చర్చ జరుగుతుంది. ఈ నెల 15 తర్వాత ఏ క్షణంలోనైనా సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ఉందని పెద్ద ఎత్తున మండలంలో చర్చ నడుస్తుంది. రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో, వివిధ రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎవరికి అండగా ఉంటాయో, ఎవరికీ పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారోరని ఆశావాహులలో టెన్షన్ మొదలైంది. జిల్లాలో ఎన్నికలకు



సంబంధించిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ నమూనాలు కూడా ముదిరించడం జరిగిందని వార్తలు వస్తున్నాయి.

# మృతుల కుటుంబాలకు పరామర్శ





**కామారెడ్డీ జిల్లా/ఎల్లారెడ్డీ/ఫిబ్రవరి 9/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మండలంలోని శివ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహే ష్ నానమ్మ మృతి చెందినవిషయం తెలు సుకున్న మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ వెం కట్రాంరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ ఆదివారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసినివాళులు అర్పించారు కు టుంబ సభ్యులకు 5,000 రూపాయల ఆర్థి క సహాయాన్నిఅందజేశారుఅనంతరం మం డలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన చాకలి ఏగొండ శనివారం రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు5,000 రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుం బ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు విష యాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకొని వెళ్లి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిం చారువీరితో పాటు బ్రాహ్మణపల్లి మాజీ స ర్పంచ్ లక్ష్మిబాలయ్య గ్రామ ఉపాధ్యక్షులు సాయిలు కిషన్ ప్రేమయ్య దుర్గయ్య కిష్ట య్య బిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మహేష్ సీనియర్ నాయకులు సంజీ వరెడ్డి సుఖేందర్ రెడ్డి మృతరి అమృత్ రా వు జయరాజ్ బాగయ్య నారాయణ తది తరులున్నారు

# సింగరేణి సంస్థలో పని చేసి పదవి విరమణ పొందిన అజీజ్ కు ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు ఘనంగా సన్మానం

### వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్.

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ 37 సం:రాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి ది.31/01/2025 శుక్రవారం రోజున పదవి విరమణ పొందిన శ్రీ అజీజ్ కు, భార్య, ముగ్గురు పిల్లలు, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి, ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడమైనది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, చిలక రాజయ్య, పాల్గొని, వారు మాట్లాడుతూ ఫ్యాబ్రికేషన్ డిపార్ట్మెంట్లో బంకర్లు, గేర్ బాక్సు, క్రషర్లు, రిపేరింగ్ చేయడంలో వారు సిద్ధహస్తులు, వారు తన పని తాను చేసుకుంటూ ఇతరులను నొప్పియ్యకుండా పనిచేయడంలో దిట్ట, వెంటిలేషన్ ఫ్యాన్ ఎరక్షన్ కొత్తవి ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యం, కనుపరుస్తూ శ్రద్ధవహించి, ప్రొడక్షన్ ప్రోడక్టివిటీ లో సహయా సహకారలు అంది ఇవ్వడంలో వారు సిద్ధహస్తులు, రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని, ఈ సందర్భంగా తెలియచేసారు. వర్క్ షాప్ హెచ్ఓడి శ్రీకాంత్ , శంకర్ మంచిగా పని చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఎం. రోషన్, సుంకర రామచందర్ రావు, యాకుబుద్దీన్, కాసర్ల మోహన్, చావ వెంకటేశ్వర్లు, కొదురుపాక సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, జడల చంద్రశేఖర్,అథర్, ఖాజా పాషా, బాబర్ పాషా, కిషన్, సారా సమ్మయ్య, శ్రీనివాస్, ఏసురత్నం, శ్రీనివాస్, రమాకాంత్ మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు అభినందన



**కామారెడ్డీ జిల్లా/ఎల్లారెడ్డీ/ఫిబ్రవరి 9/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపల్ పరి ధిలోని గండిమాసానిపేట హైస్కూల్ గ్రౌండ్ లో బేమరి నరేందర్ గౌడ్ గ్రామస్తుల సహ కారంతో ఆదివారం నిర్వహించిన వాలీబా ల్ పోటీల విజేతలుగా ఆశ్రఫ్ అనిల్ జట్లు నిలిచాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేత లకు మొదటి బహుమతి 5000నగదు ద్వి తీయబహుమతి2500 నగదుగానిర్ణయిం చారు టోర్నమెంట్ లో 18 టీంలు పాల్గొన గా మొదటి బహుమతి కెప్టెన్ అస్రఫ్ సార ధ్యంలో కామారెడ్డి టీం గెలుచుకుంది ద్వితీ య బహుమతి కెప్టెన్ అనిల్ సారధ్యంలో తాడ్వాయి టీం గెలుచుకుంది విజేత జట్ల కు సభ్యులు బహుమతులను ప్రధానం చే శారుయువతనుక్రీడల్లో ప్రోత్సహించే వి ధంగా టోర్నమెంట్ ను నిర్వహించిన బేమ రి నరేందర్ గౌడ్ ను విజేత జట్లను గ్రామ స్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ దాస్ కుచలకంటి శంకర్ జ్ఞానేశ్వర్ గౌడ్ సందీప్ గౌడ్ జంగసాయిలు ఖలీల్ పా షా తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్నారి సహస్రను ఆశీర్వదించిన చైర్మన్ మువ్వా విజయ బాబు



**ఖమ్మం/ స్టాపర్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి : పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్ నందు జరిగిన మందపాటి ప్రభాకర్ రెడ్డి, కవిత వారి మనమరాలు సహస్ర అన్నప్రాసన వేడుకలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

### చిన్నారి వేదాన్ష్ రామచంద్ర ను ఆశీర్వదించిన.తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు



**ఖమ్మం/స్టాపర్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

అల్లిపల్లి ముత్యాలమ్మ తల్లి గుడి నందు జరిగిన నారగాని శ్రీధర్-సిరి దంపతుల కుమారుడు వేదాన్ష్ రామచంద్ర అన్నప్రాసన వేడుకలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## తొట్టెల కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పా ర్టీ మండలఅధ్యక్షుడు కురుమసాయిబాబా

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 9/అక్షరంన్యూస్:**

మైలరాం భాను కుమారుడి తొట్టెలకార్యక్రమానికిఎల్లారెడ్డిమండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన చి న్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభా కాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆయ నతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు



## చైర్మన్ మువ్వా కు అభినందనలు తెలిపిన.. మిట్టపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య

**ఖమ్మం/స్టాపర్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం : మిట్టపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణయ్య , మాగంటి శ్రీను గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు ని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.



## సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం /ఫిబ్రవరి 9/అక్షరం న్యూస్ -**

ఫిబ్రవరి 10 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడు కాసాని

### పేదల ఇళ్ల స్థలాల పోరాటాలకు మార్గదర్శి కాసాని

### కాసాని స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్ పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్







**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 9 / అక్షరం న్యూస్ –**

ప్రజా సమస్యలపై పనిచేయడంలో అలుపెరగని పోరాటయోధుడు కాసాని ఐలయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది . ముందుగా కాసాని చిత్రపటానికి పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎం ఎన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు,శత్రువుల నుండి భౌతిక దాడులు సైతం ఎదుర్కొన్నాడని అన్నారు.తన యావత్ జీవితాన్ని పార్టీకి ప్రజలకి అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు.ఇళ్ల స్థలాల పోరాట్లో జైలుకు వెళ్లి పేదలకు భూమి పంచేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించడాని అన్నారు.ప్రస్తుతం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఐలయ్య పేదల తరపున పోరాడుతూనే ప్రజల మధ్యలో తన ప్రాణం పోవాలని కోరుకున్నాడని అదేవిధంగా తన తొలి శ్వాస విడిచే వరకు కూడా పోరాటాల్లో భాగస్వాములు అయ్యారని ఆయన గుర్తు చేశారు. తన అనారోగ్య సమస్యలను సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో ప్రజల తరపున పోరాటంలో వినలేని కృషి చేశారని ఆయన కొనియాడారు పేదల పక్షాన పోరాటమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ పెద్దదిక్కును కోల్పోయింది**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్క్సిస్టు పార్టీ పెద్ద దిక్కును కోల్పోయిందని ఐలయ్య మరణం జిల్లాకు ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్ల స్థలాలు భూ పోరాటాలకు ఐలయ్య గారు సదా మార్గదర్శిని ఆయన బాటలో భవిష్యత్తు పోరాటాలు నిర్మించడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

**వామపక్ష ఐక్యతకు కాసాని కృషి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్.**

కొత్తగూడెం నియోజకవర్గంలో వామపక్షాల ఐక్యతకు కాసాని ఎనలేని కృషి చేశారని రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి కాసాని అని ఆయన కొనియాడారు రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పక్షాలు అభిమానించే ఏకైక వ్యక్తి కాసాని అని అన్నారు కాసాని మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ప్రముఖ న్యాయ వాదులు పుల్లయ్య నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమ నాయకులు తొగరి రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి వీరన్న ఎస్ లక్ష్మి నందిపాటి రమేష్ సీనియర్ నాయకులు ఎంవీ అప్పారావు కే హెచ్ ప్రసాద్ కే సమ్మయ్య రాజారావు విజయగిరి శ్రీనివాస్ అభిమన్యు నాగకృష్ణ సూరం ఐలయ్య జునుమాల నగేష్ ప్రమోద్ ఇందిరా ఎన్ ఎస్ రాజు ఏం ఎస్ ప్రకాష్ నరసింహారావు వాణి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి జిల్లా ముత్తారం ఫిబ్రవరి 09 (అక్షరం న్యూస్) :**

ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకొని ఆనాటి ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు గుర్తుచేసుకొని ఆనంద భాష్పాలు పంచుకున్నారు. అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఇక ముందు కూడా అందరం కలుసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేదారి ఐలయ్య, ఓరుగంటి రవీందర్, స్వామి, పూర్వ విద్యార్థులు డాక్టర్ కె.వి చారి, ఇరిగేసి రవీందర్ రావు, చిగురు విద్యాసాగర్, ఎం శంకర్, అనుము రామస్వామి, నిమ్మతి రాజేందర్, అలువోజు మహేందర్, స్వప్న, పింగిలి సంజీవరెడ్డి, తాత పోషమల్లు, గోలి రాజేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సేవ పురస్కారం2025 అందుకు న్న జమీల్ అహ్మద్



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 9/అక్షరంన్యూస్:**

జయజయ సాయి ట్రస్ట్ ఆ ధ్వర్యంలో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ లోని చి లకలూరిపేటలో నిర్వహించిన కార్యక్రమం లో మొహమ్మద్ జమీల్ అహ్మద్ కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జాతీయ సేవాపురస్కారం 2025 అందుకున్నారు ఎ మ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆంధ్రప్రదేశ్ ప ర్యావరణ నిర్వహణ కార్పొరేషన్ చైర్మన్ పాలంరెడ్డి దినేష్ రెడ్డి లు ఆయనకు అవా ర్డును అందజేశారు ప్రభుత్వ ఉపాధ్యాయు నిగా విధులు నిర్వహిస్తూనే వ్యక్తిగతంగా ఇ ప్పటివరకు 27 సార్లు రక్తదానంచేసి అత్య వసర పరిస్థితులలో ఉన్నవారికి ఆదుకుం టూ రక్తదానశిబిరాలను నిర్వహిస్తున్నందు న ఆయన సేవలను గుర్తించిఈ పురస్కా రాన్ని అందజేయడం జరిగింది అవార్డు అం దుకున్న ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞత లు తెలిపారు

# పరీక్షలు అంటే ఆందోళన వద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఫిబ్రవరి 9/అక్షరం న్యూస్ –**

విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.ఆదివారం కొత్తగూడెంలోని అంబేద్కర్ భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల కు ప్రశాంతంగా చదువుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా సిద్ధపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న 40 రోజుల సమయం మంచి సమయమని సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నపత్రాలు విశ్లేషించుకోవాలని, పాఠ్యాంశాలు మరొకసారి పునఃశ్చరణ చేసుకోవాలని, అయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిని ఇ.ఇందిర, మరియు విషయ నిపుణులు మీరా హుస్సేన్, బిఎస్ఎన్ రెడ్డి, మోహన్ రావు, సైదులు, సైకాలజీ నిపుణులు వెంకటేశ్వర బాబు, మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## హెూలీవుడ్ ఆలోచన అభినందనీయం

**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్..**



**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /ఫిబ్రవరి 9/అక్షరం న్యూస్ –**

కొత్తగూడెం పట్టణంలో మొట్టమొదటి సారి హెూలీవుడ్ కార్యక్రమ ఆలోచన చేయడం అభినందనీయమని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎం.కే.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీన పట్టణంలోని ప్రగతి మైదానంలో జరగనున్న హెూలివుడ్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు మేళవింపే హెూలీ పండుగ అని, దేశంలో విభిన్న మతాల, విభిన్న కులాల సాంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో ఉన్నాయని,మన పాత సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నేటి సాంకేతిక యుగంలో మెట్రో నగరాల్లో మాత్రమే నిర్వహించే కార్యక్రమం మొట్టమొదటి సారి కొత్తగూడెం పట్టణంలో సాంప్రదాయ రంగులతో,డిజే సౌండ్ తో,రైన్ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలు ఆనందడోలికల్లో మునిగి తేలడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో గొగ్గిళ్ళ గణేష్, అభి, బన్ను, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు,ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి-ప్రణవ్

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం.
### - విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తం..
### - మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం.
### - విద్యావేత్తగా సామాన్య ప్రజలకు సేవ..



**హుజూరాబాద్, ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెల్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు.హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు..

లికాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఒక ఏడాది కాలంలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో రెండు నెలల్లో పరిష్కరిస్తానని వెల్లడించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి ఈ లైబ్రరీగా తీర్చిదిద్దుతానని ఈ లైబ్రరీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.. హుజురాబాద్ లైబ్రరీనీ 70 వేల రూపాయల సొంత నిధులతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు.

**కరీంనగర్ , ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు. సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్.మంచిర్యాల జిల్లా కార్యదర్శి.రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి.ముడుపు ప్రభాకర్ రెడ్డి.హనుమకొండ జిల్లా కార్యదర్శి.కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్.నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త....

## రాయగూడెం గ్రామంలో కొర్ల కంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/ 9 (అక్షరంన్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో రాయగూడెం గ్రామంలో క్యాంప్ చైర్మన్ లయన్ కొర్ల కంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించి నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 200 మంది పేషెంట్స్ స్క్రీనింగ్ నిర్వహించారు. డాక్టర్ జి రవిచంద్ర ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో సుమారు 30 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. ఉచిత కంటివైద్య శిబిరం కు ఉచితంగా మందులను ఓరుగంటి నారాయణరావు మల్లికార్జున మెడికల్స్ గొల్ల నాగేశ్వరరావు సాయి మెడికల్స్ వారు అందించారు.

ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నందుకు వైరా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పీఎం జేఎఫ్ కాపా మురలీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు వారికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఆప్తమాలజీ ఉంద్రు శ్యాం బాబు వై బుచ్చి రామారావు కే గోపి నాగేశ్వరరావు చిన్న మధు, హాస్పటల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి బాబా భక్తులకు అల్పాహారం అందించిన హల్లె బస్వంత్ పటేల్



**మద్నూర్ / ఫిబ్రవరి 09(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ నుండి సాయి బాబా మందిరం నుండి గుండె నేమల్లీ సాయి బాబా మందిరం వరకు పాదయాత్ర ద్వారా నడుచుకొని వెళ్తున్న భక్తులకు హల్లె బస్వంత్ పటేల్ అల్పాహారం అందించాడం జరిగిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు . ఆదివారం రోజున సాయి బాబా భక్తులు మద్నూర్ మెనూర్ మొఘ గ్రామం రోడ్డు మార్గం ద్వారా కాలి నడక ద్వారా వెళ్తున్న భక్తులకు సేవా భక్తితో బస్వంత్ పటేల్ వారికి అల్పాహారం భాగంగా అరటి పండ్లు, నీళ్ల బాటిల్లు బిస్కెట్లు అందించి దైవ భక్తిని చాటుకోవడం జరిగింది. నేమల్లీ లోని సాయి బాబా మందిరానికి వెళ్తున్న భక్తులు అల్పాహారం భక్తులకు అందించిన వారికి శాలువా తో సన్మానం చేసి వారి యొక్క దైవ భక్తిని అభినందించడం జరిగింది. అల్పాహారం కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, హల్లె బస్వంత్ పటేల్, మాజీ ఎంపీటీసి హన్మంత్ పటేల్, మొయిన్, పాకాల్వార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి స్టేడియంలో ప్రారంభమైన ఆనంద్ మేళ






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి టౌన్షిప్ మహాత్మా గాంధీ స్టేడియంలో ఆదివారం సాయంత్రం దీప్తి మహిళా సమితి నిర్వహించిన ఆనంద మేళ ప్రారంభమైంది. ఈ మేళా కార్యక్రమాల్ని రామగుండం ఎన్టిపిసి జనరల్ మేనేజర్ చందన కుమార్ సమంత ప్రారంభించారు. ఆయనతోపాటు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రేఖా సమంత, ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు బాబర్ సలీం బాషా గుర్తింపు యూనియన్ నేత రాజేశ్వర్ అధికారుల సంఘం నాయకులు జనరల్ మేనేజర్లు స్టాల్స్ అన్ని పరిశీలించారు గేమ్స్ స్టాల్స్ ను కూడా ఆయన ప్రారంభించారు. వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన తినుబండారాల షాపులతోపాటు ఎన్ టి పి సి ఎస్ ఆర్ సేఫ్టీ విభాగం సిఐఎస్ఎఫ్ ఫైర్ విభాగం ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేశాయి. గుస్సాడీ నృత్యం ఆర్కెస్ట్రా అలరించాయి. రెండు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది.

## నలుగురికి అవయవదానం చేసిన యువతి డాక్టర్

**రోడ్డు ప్రమాదంలో కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వైద్యురాలికి బ్రెయిన్ డెడ్**

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 09 / అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో గత వారం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వైద్యుడు మృతి చెందగా, మరో వైద్యురాలు భూమిక తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ఘటనలో బాధితురాలు తీవ్ర గాయాలకు గురైన ఆ వైద్యురాలు చికిత్స పొందే క్రమంలో బ్రెయిన్ డెడ్ అయ్యింది. భూమిక తల్లిదండ్రుల అంగీకారం తో ఆర్గన్స్ దానం చేశారు. వివరాల ప్రకారం.. ఎల్బీనగర్ కు చెందిన భూమిక స్థానికంగా కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్ గా పనిచేస్తుంది. కాగా గత వారం క్రితం తన స్నేహితుడు యశ్వంత్ తో కలిసి ఓ ఫంక్షన్కు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో యశ్వంత్ ఘటనా స్థలంలోనే మృతిచెందగా భూమిక తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఈ క్రమంలో చికిత్సలో ఉన్న భూమిక కు బ్రెయిన్ డేట్ కావడంతో భూమిక కుటుంబ సభ్యులకు అవయవ దానానికి సహకరించాలని కోరడంతో



వారు సానుకూలంగా స్పందించారు. అందులో భాగంగా భూమిక అవయవాలను అవసరమైన నలుగురికి అందించారు. ఈ మేరకు అవయవ దానం చేసిన భూమిక మృతదేహానికి ఆస్పత్రి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. గుండె, లివర్, ఐస్, కిడ్నిలను ఆయన తల్లిదండ్రులు దానం చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ ఎస్ కృషి

## సీతారాం ధూళిపాళ

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 09 / అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ ఎస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఆదివారం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపురి కాలనీలో మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చిత్రపురి కాలనీలో రో హౌసెస్ కు వెళ్లారు. అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న అభిప్రాయ సేకరణ ప్రకారం రోడ్లు, నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడ రిజర్వాయర్ అవసరం ఎంతైనా వుందని, చిన్నపిల్లలకు కేటాయించిన టాట్ లాట్ ఆటస్తలంలో రో హౌస్ లు కట్టారన్నారు. రోడ్డు వేయడానికి మున్సిపాలిటీ బడ్జెట్ కేటాయించినా వీరు అభ్యంతరం చెప్పడంతో రోడ్ల దుస్థితి అలానే కొనసాగుతుందన్నారు. అమ్మా పెట్టదు అడుక్కోనివ్వదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. మునిసిపాలిటీ అధికారులు కలుగజేసుకొని మొత్తంగా వీధి వీధికి బందోబస్తు, సిమెంట్ రోడ్లతో పాటు రో హౌస్ నుండి ఎల్.ఐ.జి వరకు రహదారినీ ఏర్పాటు చేయాలని, మార్గ మధ్యంలో ప్రభాకర్ రెడ్డి విగ్రహం దగ్గరలో క్యామ్బియాంట్



అమరాంతిన్ వారు ఎలక్ట్రిసిటీ హై టెన్షన్ వైర్ క్రింద గల స్థలాన్ని స్థానిక నాయకులు కుమ్మక్కై వారి సహకారంతో తమ ప్రాజెక్టులో కలుపుకోవడం జరిగిన విషయం తెలియజేశారు. తదుపరి చిత్రపురి ఎల్ఐజి, ఈడబ్లుఎస్ వేల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 1912 ఫ్లాట్స్ గల సముదాయానికి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అభిప్రాయ సేకరణ ప్రకారం స్థానికంగా నీరు విద్యుత్ శక్తి, రోడ్ల నిర్వహణ సరిగానే ఉందని, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయం, దానిపై ఉన్న పై అంతస్తులో నిర్వహిస్తున్న బడి పిల్లల నెలసరి ఫీజులు మొత్తంగా ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ వాళ్ళు కైవసం చేసుకుంటున్నారనీ ఫిర్యాదు చేశారు. కావున ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహణ కూడా స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లకు అప్పజెప్పితే బాగుంటుందని విన్నవించుకున్నారు. తదుపరి దాదాపు రూ.40 లక్షల మున్సిపల్ బడ్జెట్ కమ్యూనిటీ హాల్ కట్టడానికి విడుదల చేసినా ఆ మొత్తం ఏమైందో కానీ నామమాత్రపు అసంపూర్తి కట్టడం జరిగిందని, ఈ కట్టడం పూర్తి చేయాలని స్థానికులు మొర పెట్టుకున్నారు. ఇక పోతే బస్తీ దవాఖాన పేరుకు మాత్రం ఉందని, సుస్తీ పడి సాగుతుందని, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులకు ఎల్ల వేళలా అండదండలుగా భారత రాష్ట్ర సమితి తరఫున మేముంటామని మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ బి. ఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, మల్యాద్రి నాయుడు,ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, డి. సుమనళిని, బండమీది మల్లేష్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, రామ సుబ్బ రెడ్డి, బోడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాయిగూడెం లో ఉచిత కంటి వైద్య శిబిరం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైరా ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య ఈ శిబిరం స్థానిక జెపి హై స్కూల్లో కొర్లకుంట నాగేశ్వరరావు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారు హాజరయ్యారు. వైద్య పరీక్షలు అనంతరం 30 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఈ ఆపరేషన్లు వైరాలోని లయన్స్ కంటి ఆసుపత్రి నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిబిరం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వైద్య పరమైన తగిన సలహాలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ,కొర్లకుంట నాగేశ్వరరావు, లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వహకులు వుంద్రు శ్యాంబాబు, డాక్టర్ రవిచంద్ర లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది జి.నాగేశ్వరరారావు, కె. గోపి, డి.చిన్న , నంబూరి రామారావు,బైరు లక్ష్మీనారాయణ, నంబూరి నరేందర్, సురపాలి ప్రేమ్ కుమార్, సురపాలి ప్రభాకర్, బోయిన సారథి, బోయిన కృష్ణయ్య, కోసూరి రాజీబాబు, లక్క రాముడు, బోయిన గురవయ్య, సీతలా వేంకటేశ్వర్లు, కోసూరి పానకాలు, ,లింగం వీరబాబు తదితరులు పాల్గొన్నారు. మల్లికార్జున మెడికల్స్ఈ క్యాంపు కి మందులు అందజేశారు.

# చదువుతోనే.. భవిష్యత్తు..

**వీవీ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 40వ వార్షికోత్సవ%శీ%లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:విద్యార్థులు బాగా చదవాలని.. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఎంపీ రామసహాయ%శీ% రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. వీవీ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని.. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, వీవీ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ రేఖల భాస్కర్, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి హాజరయ్యారు. విద్యార్థి దశ కీలకమైందని.. ఇప్పుడు శ్రద్ధతో చదివితే.. భవిష్యత్తులో పేరొందిన డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, పారిశ్రామికవేత్తలుగా, క్రీడారంగంలో ప్రసిద్ధి చెందుతారని అన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా.. వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటిన వారిని ఆశీర్వదించారు. పాఠశాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కమనియంరమణీయం

**-శ్రీవెంకటేశ్వర స్వామికల్యాణం**



**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-**
మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం గోధూళి సుముహూర్తాన అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది. మొదట ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి ప్రత్యేక పూజల అనంతరం కంకణ ధారణ, మాంగళ్య ధారణ గావించారు ఆలయ అర్చకులు.ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం ఇరువైపులా మెట్లు, క్యూలైన్లు,తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు,అన్నదానం కల్పించారు.ఈ కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయ అధికారులు స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ ,నాయకులు ,భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తుచేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా అక్షరాలతోవ వార్షికోత్సవం

## కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం..విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్‌హాల్‌లో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథల, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైర్డ్ హెచ్‌ఎం, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం ఛైర్మన్ స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో పరిశ పుల్లయ్య, భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మార్పులను గమనిస్తూ పీడితుల పక్షాన నిలిచే కవిత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించే రచనలు రావాలన్నారు. సామాన్యుల పక్షాన కవిత్వ నిలవాలన్నారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాల తోవ సాహిత్య సంస్థను అభినందించారు.

జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్‌ను బలపరుస్తూ కవిత్వం రావాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని బలపరచాలన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సైదులు ఐనాల మాట్లాడుతూ నేర్చుకోవడం, నేర్పడం కవులు చేయాలన్నారు. కవులను ప్రోత్సహిస్తూ ఏడేళ్ళుగా అక్షరాల తోవ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాళ్లూరి లక్ష్మి, ప్రముఖ రచయిత, గాయకుడు యోచన మాట్లాడుతూ అక్షరాలతోవ సాహిత్య సేవను విశ్లేషిస్తూ అభినందించారు. ప్రముఖ సినీ దర్శకులు కొత్తపల్లి శేషు తన ప్రసంగంతో సభను అలరించారు. తెలుగు భాషా గొప్పతనం, అక్షరాల తోవ సాహిత్య సేవను కొనియాడుతూ వినిపించిన కవిత అందరినీ ఆకట్టుకుంది. విజేతల కథల, కవితలతో రూపొందిన పుస్తకాన్ని రాచమళ్ల ఉపేందర్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అక్షరాల తోవ వార్షికోత్సవం సందర్భంగా







ప్రముఖ సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావును సన్మానించారు.రెండు తెలుగు రాష్ట్రాల లోనుండి వచ్చిన కథ కవిత విజేతలు స్పందన సభికులను ఆకట్టుకుంది.. అనంతరం కథల, కవితల విజేతలకు పురస్కారం అందచేశారు. ప్రముఖ గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ల శ్రీనివాస్, పొట్టేటి వెంకట్రామయ్య, సీత్లానాయక్ గీతాలు అందిరనీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, ప్రముఖ కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, ఇబ్రహీం నిర్గుణ్, పెద్దోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి లాంటి పార్టీ కోసం ఎలాంటి ద్రోహం లేకుండా నాయకులు పని చేయాలి... సొంత పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పిన వారిని ఉపేక్షించం... కష్టపడే కార్యకర్తలకు ఎన్నికల్లో ప్రాధాన్యం... కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవం.. కల్పించే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చింది ప్రజామోదం ఉన్న.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పట్టణంలో జరిగిన నియోజకవర్గం స్థాయి విత్రృత సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల...స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలిస్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకోవాలికష్టపడే కార్యకర్తలకు ఎన్నికల్లో ప్రాధాన్యంకాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవంకల్పించే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిందిప్రజామోదం ఉన్న నేతలను ఎన్నికల్లో ఎన్నుకోవాలితల్లి లాంటి పార్టీ కోసం ఎలాంటి ద్రోహం లేకుండా నాయకులు పని చేయాలిసొంత పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పిన వారిని ఉపేక్షించంగ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు కేంద్ర ప్రభుత్వం సహకారం లేక పోయినా సీఎం రేవంత్ గుండె ధైర్యం తో పాలన చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి.అరాచకం లేని ఖమ్మం ప్రగతిశీల ఖమ్మం కాంగ్రెస్ పాలనలోమున్నేరు వరద గండం లేకుండా శాశ్వత పరిష్కారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నిర్ణయం మేరకు కమిటీలు పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పును శీరసా వహిస్తా ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 09 :**

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంగించి 10ఏళ్లలో 36మంది ఎమ్మెల్యేలకు చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిందే బిఆర్ఎస్ పార్టీ అని, వాళ్ళు చేస్తే సంసారంవేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీం కోర్టులో ఉందని, ఎవరైనా కోర్టు తీర్పుకు లోబడి ఉండాల్సిందేనని, ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు

# కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ, విద్య,

### ఆరోగ్య, సంక్షేమ రంగాలకు నిధులు పెంచాలి .. ఇందిర పార్క్ వద్ద మహా ధర్నా జయప్రదం చేయండి .. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

ఏన్కూరు:- కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం తోపాటు విద్య, ఆరోగ్య సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయం లో దొంతి బోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి అలోచన చేయలేదు అన్నారు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు గిట్టుబాటు ధరల చట్టబద్ధత, దేశవ్యాప్త రైతు రుణమాఫీ కోసం గత ఐదు సంవత్సరాలుగా రైతులు అనేక రూపాల్లో ఉద్యమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, మరో వైపు ఎరువులు సబ్సిడీ,పంట భీమా పథకాల కు కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించేందుకు బడ్జెట్లో సానుకూల దృక్పథం కనిపిస్తుంది అన్నారు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు విద్య ఆరోగ్య రంగాలకు 10 శాతం నిధులు కేటాయింపులు చేయాలని కోరారు కేంద్ర బడ్జెట్ సవరణలు కోరుతూ మహా ధర్నా జయప్రదం కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా లక్ష్మా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ మువ్వా ను కలిసిన చిన్ననాటి మిత్రులు బొంతు రవి , కోటేశ్వరరావు .

**ఖమ్మం/స్టాపర్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**



సత్తుపల్లి : పట్టణానికి చెందిన చిన్ననాటి మిత్రులు బొంతు రవి , కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ బాబు కలుసుకొని ఆయన నుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి - బొడ్డు శ్రీధర్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 09 / అక్షరం న్యూస్ :**

మణికొండలో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని బొడ్డు శ్రీధర్ అన్నారు. ఆదివారం మణికొండలోని వివిధ ఆర్యవైశ్య సంఘాలు సంఘటితంగా ఎర్రం శ్రీనివాస్ ఇంట్లో బొడ్డు శ్రీధర్ అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి మొదటి కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కోర్ కమిటీ నిర్ణయం మేరకు మణికొండలోని వివిధ రాజకీయ పక్షనేతలను కలుపుకొని వాసవి మాత అమ్మవారి గుడి కట్టాలని, అందుకోసం అందరి సహాయ సహకారాలతో మణికొండలో తగిన స్థలాన్వేషణ చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సముద్రాల రమేష్, శ్రీహరి, బద్రీనాథ్, నాగరాజు, రత్నం, ప్రవీణ్, సాయిరాం, సురేష్, కృష్ణ, శివ ప్రసాద్, వేణు, స్రవంతి, సమంత, లాస్య, రక్షిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్న

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరంన్యూస్)**

ఆదివారం నాడు పాల్వంచలో జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, అభినందించారు. పాల్వంచ పట్టణ వ్యాపారస్తులు కళ్యాణం లక్ష్మీపతి అమ్మవారి పూజ సందర్భంగా కొత్వాల పాల్గొని, పూజల్లో పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేళ్ల రైతు నాయకులు కోళ్ళ రాంబాబు మనుమరాలు ఓణీల అలంకరణ, మనుమడు పంచల అలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవులు ఆశీర్వదించారు. -కెటిపిఎస్ ఉద్యోగి దొనకొండ రామకృష్ణ నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం సందర్భంగా కొత్వాల పాల్గొని, అభినందించారు. రాహుల్ గాంధీ నగర్ నివాసి, లెక్చరర్ గజ్జి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశంలో కొత్వాల పాల్గొని, అభినందించారు. పాల్వంచ మండలం కారెగట్టు నివాసి రమేష్ కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. రవాణాశాఖ ఉద్యోగి నంది శివయ్య కుమార్తె వివాహ వేడుకల్లో కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాండురంగాపురం నివాసి పూసల విశ్వనాథం కుమారుని వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 9 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు లో నివాసం ఉంటున్న సుగ్గల నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు అంగీకరించిన కుమారులు సుగ్గల నరేందర్ సుగ్గల సురేందర్ లను పలువురు అభినందించారు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అందులకు కంటి చూపు ప్రసాదిస్తుందని మరణానంతరం 6 నుండి 8 గంటల్లోగా నేత్రదానం చెయ్యాలని నేత్రదానం అనగా నల్లటి కను గుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయటం మాత్రమే అన్నారు కనుగుడ్డును పూర్తిగా తీయరని తెలిపారు నేత్ర నిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి తాటికొండ రాము పోలా శ్రీనివాసరావు కట్టా కృష్ణార్జునరావ్ సందీప్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ నాగేశ్వరరావు శీలం వెంకట నర్సిరెడ్డి గజ్జల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ సంస్థ తరపున పేదలకు అల్పాహారం అందజేత



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 09 / అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పేదలకు మానవ సేవే మాధవ సేవ సంస్థ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ చైర్మెన్ ఏర్వ కుమార స్వామి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆదివారం అరాంఘర్‌లో పేదలకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఏర్వ కుమార స్వామి మాట్లాడుతూ.. పేద ప్రజలకు మానవ సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మానవ సేవే మాధవ సేవ సంస్థ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని కార్యక్రమాలను రూపొందించి పేద ప్రజలకు సేవలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మంజుల, అనిత, సునీత శర్మ, దినేష్ రెడ్డి, ధాతలు సహకారం అందించారు. సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవలో భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని, మేము చేస్తున్నం మీరు చేయాలనే అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి, రమేష్ రెడ్డి, కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్, దినేష్ రెడ్డి, గౌరీ ప్రేమ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి - సీపీఐ



**జఫర్ గడ్,ఫిబ్రవరి9, అక్షరంన్యూస్ :**
జఫర్గడ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశం మంద బుచ్చయ్య అధ్యక్షతన జరిగినా సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ పాల్గొని తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చినా హామీలను నెరవేర్చి స్థానిక సంవస్థల ఎన్నికల్లో వెళ్లాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలను ఇచ్చి వాటిని తూతూ మంత్రంగా ప్రజలకు ఇచ్చి గ్రామ పంచాయతీల సమస్యలను గాలికి వదిలిందన్నారు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెసోళ్ల చెప్పే విదంగా తీసుకొచ్చారు. నిజమైన లబ్ధిదారుల అందని ద్రాక్షలా ఉందన్నారు ఇండ్ల స్థలం లేనివారి ఊసే కరువైందని రైతు రుణమాఫీ ఎదో చెప్పం ఇచ్చాం అన్నట్టుగా చేశారు.అది పూర్తి అమలు చేయక పోవడం రైతాంగానికి రైతు భరోసా పథకం భరోసాను ఇస్తాధనుకుంటే కాలయాపన చేస్తూ రైతులను ఊరిస్తున్న భరోసాల ఉందని ఎద్దేవా చేశారు పెండింగులో ఉన్న వరి ధాన్యం బోనసులని విడుదల చేయాలని ఇచ్చినా హామీలను సక్రమంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే స్థానిక సంవస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిర్ణయం తీసుకోక తప్పదని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాతృమూర్తి అరూరి వెంకటమ్మా ఇటీవల మరణించగా వారి కుటుంబాని పరామర్శించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా ఉపుగళ్ళు గ్రామ కార్యదర్శి పెండ్యాల సమ్మయ్య ఎండీ జాఫర్ రాజు సాయిలు రాములు రవి లక్ష్మయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చొరవతో

### నర్సంపేట డిపో నుండి దుబ్బగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం

**తమ గ్రామానికి బస్సు రావడం కలగానే మిగిలిపోతుందనుకున్న గ్రామస్తుల కలను నెరవేర్చిన మంత్రి సీతక్క**

**మంత్రి సీతక్క గారికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**మహబూబాబాద్ జిల్లా గంగారం ఫిబ్రవరి9 ( అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని పల్లెల అభివృద్దే దేశ అభివృద్ధి అని మహాత్మాగాంధీ సిద్ధాంతాన్ని నమ్మిన మంత్రి సీతక్కమార్యూల ప్రాంతమైన దుబ్బు గూడెం గ్రామ పంచాయతీకి గత పది సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దుబ్బు గూడెం గ్రామస్తులు ఈ ప్రాంత ప్రజల కష్టాలను మంత్రి సీతక్క అనుభవించింది కాబట్టే తమకు బస్సు సౌకర్యం కల్పించిందాని అన్నారు ఈకార్యక్రమంలో మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయూత



**జఫర్ గడ్,ఫిబ్రవరి9, అక్షరంన్యూస్ :**
జఫర్ గడ్ గ్రామానికి చెందిన మొగిలిపాక మల్లేశం ఇటీవల అనారోగ్యం బాధతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పదవ తరగతి 1997-98 బ్యాచ్ కి చెందిన స్నేహితులు అందరూ కలిసి ఆదివారం వారి మిత్రుడు మొగిలిపాక మల్లేశం కుటుంబానికి అండగా ఉండాలని భావించి వారి పదవ తరగతి బ్యాచ్ తరుపున రూ.31.000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు కుల్ల రాజు, బైరి రవి,మదన్ మోహన్,దిలీప్, రేష్మ, రాజు,భాస్కర్, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు.....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్**
కలెక్టరేట్లో సోమవారం నాడు (10.02.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు , ప్రజలు దీనిని గమనించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆహ్లాదకర వాతావరణంలో ఎన్ టి పి సి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం...





జ్ఞాపకాలు పంచుకున్న రిటైర్డ్ ఉద్యోగులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండంలో పనిచేస్తూ ఉద్యోగ వేళల్లో పని స్థలాల్లో కలుసుకునే ఉద్యోగులు... తాము రిటైర్ అయిన తర్వాత మళ్లీ పెద్ద ఎత్తున కలుసుకోవడానికి తమ అనుభూతులు జ్ఞాపకాలు పంచుకోవడానికి ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఆదివారం జ్యోతి నగర్ టౌన్షిప్ లో కలిశారు. ఎన్టిపిసి రామగుండం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ద్వారా ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న గుంటూరు నెల్లూరు విజయవాడ విశాఖపట్నం హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సుమారు 400 మంది రిటైర్డ్ ఉద్యోగులు సతీ సమేతంగా ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఎన్ టి పి సి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం, గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి సి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా రామగుండం ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ హాజరయ్యారు. ముందుగా రేవాకు కేటాయించిన కార్యాలయాన్ని బాబర్ సలీం పాషా ప్రారంభించారు. అనంతరం కాకతీయ ఫంక్షన్ హాల్ లో రేవా అధ్యక్షుడు ఆకుల రామకృష్ణ అధ్యక్షతన సమ్మేళనం ప్రారంభమైంది. బాబర్ సలీం పాషా విజయ్ కుమార్ ఇతర నాయకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సమావేశంలో శ్రీ బాబర్ సలీం పాషా, సెంట్రల్ . బాబర్ సలీమ్ పాషా మాట్లాడుతూ ఎల్లవేళలా సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవలో ఉన్న విశ్రాంత ఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశానికి ప్రత్యేకంగా సుదూర ప్రాంతాలైన గుంటూరు, నెల్లూరు, హైదరాబాద్ వంటి ప్రదేశాలనుంచి విశ్రాంత ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరైనారు. విశ్రాంత ఉద్యోగుల సమాచారార్థం రిటైర్మెంట్ కార్డును' ని బాబర్ సలీం పాషా , బిజోయ్ కుమార్ సికదర్, , రేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్, సట్టు ముత్యాలు, ప్రధాన కార్యదర్శి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తేరా వీరయ్య, సీనియర్ విశ్రాంత ఉద్యోగి మరియు మాజీ కార్పొరేటర్ శ్రీమతి కొలిపాక సుజాత తమ సందేశాన్ని అందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎన్టీపీసీ రామగుండం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు తిరుమల సురేందర్, డాక్టర్ దుర్గం నర్సయ్య, మంగళంపల్లి రాంనారాయణ, దేవ లాలయ్య, అడెల్లి వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, చెప్యాల శ్రీపతి రావు గుర్తింపు యూనియన్ నేతలు బండారి కనకయ్య ఆరెపల్లి రాజేశ్వర్డీజీఎం హెచ్ఆర్ ప్రవీణ్ చౌదరి, ఆదేశ్ పాండే

# కాసర్ల "సాన్వీ రెడ్డి..జన్మదినం సందర్భంగాగోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్

### దస్తగిరికిజిబియ్యం నిత్యావసర సరకులుఅందించిన అమ్మమ్మ తాతయ్యచింతిరెడ్డి లక్ష్మి కళా - కొండాల్ రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఉద్యోగ రిత్యా అమెరికాలో నివాసం ఉంటున్న కాసర్ల శరణ్య - శ్రవణ్ రెడ్డి (సాఫ్ట్ వేర్) దంపతుల కూతురు కాసర్ల సాన్వీ రెడ్డి 2 వ జన్మదినం ఆదివారం అమెరికాలో ఉన్న తమ మనుమరాలు సాన్వీ రెడ్డి 2 జన్మదినం సందర్భంగా..సాన్వీ రెడ్డి అమ్మమ్మ - తాతయ్య, మామయ్య - అత్తమ్మ తెలంగాణ సమాచారం, రెడికలం పత్రిక ఎడిటర్ చింతి రెడ్డి లక్ష్మి కాళ - కొండల్ రెడ్డి , సందీప్ రెడ్డి - ఐశ్వర్య రెడ్డి దంపతులుజ్యోతి గాంధీ ఫౌండేషన్ సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం కిడ్నీ వ్యాధితో డయాలాసిస్ చేయించుకుంటున్న గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరికి ప్రెస్ క్లబ్ ఆడిటోరియం లోప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరికి 25 కిలోల బియ్యం తోపాటు నిత్యావసర సరకులనుప్రెస్ క్లబ్ నాయకుల చేతుల మీదుగా బియ్యం నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, గాంధీగిరి యు ట్యూబ్ ఛానల్ అధినేత సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ మాట్లాడుతూ... తమ మనుమరాలు సాన్వీ రెడ్డి జన్మదినం సందర్భంగా..కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్న ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరికి బియ్యం నిత్యావసర సరకులు అందించడం అభినందనీయమని చింతి రెడ్డి లక్ష్మి కళ - కొండాల్ రెడ్డి దంపతులను కొనియాడారు.చిరంజీవి సాన్వీ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో సాన్వీ రెడ్డి అత్తమ్మ - మామయ్య చింతిరెడ్డి ఐశ్వర్య - సందీప్ రెడ్డి, దర్శిని పత్రిక ఎడిటర్ మాటేటి శ్రీనివాస్,మందాటి మహేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3 కె రన్ ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి ఎఫ్.సి.ఐ ప్రాంతంలోని ప్రముఖ ఫిట్నెస్ సెంటర్ ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం3కె రన్ ఘనంగా నిర్వహించారు.ఆరోగ్య పరిరక్షణ, ఫిట్నెస్ పై అవగాహన ఎంపొందించడమే లక్ష్యంగా ఉదయం ఈ కార్యక్రమాన్ని ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు షకీల్ , ముజామిల్ ,దాసరి రాజలింగు, ఫక్రొద్దీన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....."ఆరోగ్యమే అసలైన సంపద అని నేటి ఆధునిక జీవన శైలిలో యువత, మహిళలు, ఉద్యోగస్తులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అన్నారు...నిత్యం వ్యాయామం, నడక, జిమ్ వంటి శారీరక కార్యకలాపాలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలియజేసారు.నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతూ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదంలో ఉన్నారని ఆవేదన చెందారు..యువతే దేశ భవిష్యత్తు అని,వారికి సరైన మార్గనిర్దేశం చేస్తేనే బలమైన సమాజం ఏర్పడుతుంది అన్నారు.అందుకే ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజంలోని పెద్దలు బాధ్యతగా వ్యవహరించి యువతని డ్రగ్స్ నుండీ కాపాడాలని కోరారు...

ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో ఫిట్నెస్ పట్ల ఆసక్తిని పెంచుతాయి" అని అన్నారు. ఈ సందర్భంగా ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులనీ మరియు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాసిగంటి సుధాకర్, రాఘవరెడ్డి,సింగం కిరణ్,ఆముల సరణ్,తాజ్, అశోక్,ఆసీఫ్,మాజిద్,సలీం,గౌస్,శ్రీకాంత్,ప్రణయ్,సనత్,వినయ్,సమీరా అంజలి,గాయత్రి, నీలోఫర్,హుదా, తపస్వీ, మంజు,అతీయా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టు కాంట్రాక్ట్ కార్మికులకు క్రికెట్ పోటీలు ...

### క్రీడలతో కార్మికుల్లో స్నేహ సంబంధాలు

### ..ఏ బి సి రెడ్డి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
క్రీడలతో కార్మికుల్లో స్నేహ సంబంధాలు ఎంతగానో పెంపొందుతాయని ఎన్టిపిసి సీనియర్ కాంట్రాక్టర్ ఏ బి సి రెడ్డి అన్నారు. ఆదివారం వివిధ కంపెనీలకు చెందిన కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ లో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏ బి సి రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ప్రాజెక్టులో పనిచేసిన కార్మికులు పనికి వచ్చామా వెళ్ళాము అన్నట్లుగా ఉంటుంది కానీ ఒక ఎన్ టి పి సి తెలంగాణ స్టేజ్ వన్ లో ఉత్పత్తిలో తమదైన క్రియాశీలక పాత్రను పోషిస్తూనే క్రీడల్లో కూడా పాల్గొనడానికి ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని ఈ క్రీడల ద్వారా తోటి కార్మికుల పట్ల సోదర భావం మంచి సన్నిహిత్యం ఏర్పడుతుందన్నారు. ఈ



క్రికెట్ టోర్లమెంట్లో మొదటి బహుమతి గెలిచిన హెచ్ ఈ ఎం ఎస్ మొదటి బహుమతి, రెండవ బహుమతి వోల్టేక్ కైవసం చేసుకున్న జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఎం ఎస్ ,వోల్టేక్ సైట్ ఇన్చార్జులు హరీష్, అరుణ్ కుమార్ యాదవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్‌తో జాగ్రత్త



నేడు అంతటా డిజిటల్ బ్యాంకింగే. అందరికీ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడంతో స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. అయితే ఇదే.. సైబర్ మోసగాళ్లకు కూడా చేతినిండా పని దొరికేలా చేస్తున్నది. ఖాతాదారుల అమాయకత్వం, ఏమరుపాటే ఈ కేటుగాళ్ల పెట్టుబడి. రోజురోజుకూ సరికొత్త వ్యూహాలతో స్కాములకు తెగబడుతున్నారు. మోసపోయామని బ్యాంకుల వద్దకు పరుగులు పెడుతున్నవారెందర్నో మనమూ చూస్తూనే ఉన్నాం. దీంతో బ్యాంకర్లు కస్టమర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎస్బీఐ, పీఎన్‌బీతోపాటు.. ప్రైవేట్ రంగ బ్యాంకులు ఐసీఐసీఐ, యాక్సిస్ మరికొన్ని తమతమ ఖాతాదారులకు సూచనలు, సలహాలు అందజేస్తున్నాయి.మొబైల్ ఫోన్లకు వచ్చే అనవసరపు మెసేజ్‌లు, లింక్‌లపై క్లిక్ చేయవద్దని.. ఓటీపీలు, డెబిట్/క్రెడిట్ కార్డు నెంబర్ల పిన్ నెంబర్లు, ఇతరత్రా సమాచారం ఎవరికీ ఇవ్వరాదని కోరుతున్నాయి. ఈ తరహా మెసేజ్‌లు, కాల్స్‌పై దగ్గర్లోని బ్యాంక్ శాఖల్లో ఫిర్యాదు కూడా చేయవచ్చని చెప్తున్నాయి. ఇక గుర్తుతెలియని యాప్‌ల జోలికి వెళ్లరాదని, వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవద్దని కూడా సలహా ఇస్తున్నాయి. రివార్డు పాయింట్లతో ఉచ్చులోకి దించాలని చూసిన మోసగాళ్ల ఎత్తును కనిపెట్టి ఇటీవలే ఎస్బీఐ తమ ఖాతాదారులను అప్రమత్తం చేయడం గమనార్హం. మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌తో పని జరుగడం లేదనుకున్న కేటుగాళ్లు.. ఇప్పుడు యాప్‌ల ద్వారా ముందుకెళ్తున్నారు. ఏపీకే ఫైల్స్‌తో తెలియకుండానే మొబైల్ కస్టమర్లను ముంచేస్తున్నారు.ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే) ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్టు ఎస్బీఐ, ఐసీఐసీఐ, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు తమ ఖాతాదారులను హెచ్చరిస్తున్నాయి. ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్.. తమ యూజర్లు ప్లే స్టోర్ నుంచి థర్డ్ పార్టీ మొబైల్ యాప్స్‌నూ ఇన్‌స్టాల్ చేసుకొనేందుకు అనుమతిస్తుంది. ఈ వెసులుబాటే ఆండ్రాయిడ్ యూజర్లను హ్యాకర్లు దోపిడీ చేసేందుకు కలిసొస్తున్నది. ఏపీకే లేదా ట్రోజనైజింగ్ ద్వారా ఓ చట్టబద్ధమైన యాప్ ఇన్‌స్టాల్ చేసి యూజర్లను బురిడీ కొట్టిస్తున్నారు. దీనిపై ఎస్బీఐ తమ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో 'ఎస్బీఐ రివార్డు పాయింట్లను రిడీమ్ (గెల్చుకోవడం లేదా పొందడం) కోసం వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా బ్యాంక్ ఖాతాదారులకు మోసగాళ్లు ఏపీకేలు పంపిస్తున్నారు. దయచేసి గుర్తుంచుకోండి ఎస్బీఐ ఎప్పుడూ ఏ లింకులు లేదా ఏపీకేలనూ వాట్సాప్, మెసేజ్‌ల ద్వారా ఖాతాదారులకు పంపించదు. వాటిపై క్లిక్ చేయవద్దు. గుర్తుతెలియని ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దు' అని పోస్ట్ చేసింది.మోసపోతాం ఇలా.. 1. బ్యాంక్ ఖాతాదారులు తమ స్మార్ట్‌ఫోన్లలో హానికరమైన ఏపీకేలను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా హ్యాకర్ల ఉచ్చులో తొలుత చిక్కుకుంటారు. ఈ ఏపీకేలను ఇన్‌స్టాల్ చేసుకునేలా మోసగాళ్లు రకరకాల ఇంజినీరింగ్ వ్యూహాలనూ అమలు చేస్తూ ఉంటారు. 2. ఏపీకేపై క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇది ప్రమాదం అంటూ ఎన్నో గుర్తుతెలియని సందేశాలు వెంటవెంటనే మొబైల్‌కు వస్తాయి.

ఇందులో కెమెరా, మైక్రోఫోన్, లొకేషన్, కాంటాక్ట్స్, ఎస్ఎంఎస్ తదితర అనుమతులు అవసరమని కూడా ఉంటుంది. 3. అన్ని అనుమతులూ ఇస్తూ మొబైల్ వినియోగదారులు ఏపీకేను ఇన్‌స్టాల్ చేసుకుంటే.. హ్యాకర్లు తమ హ్యాకింగ్ డివైజ్‌లపై సదరు మొబైల్‌ఫోన్‌ను గుప్పిట్లోకి తీసుకుంటారు. ఆపై మీ విలువైన, రహస్య సమాచారం వారి చేతుల్లోకి వెళ్లిపోతుంది. క్షణాల్లో మీకు సంబంధించిన అన్ని ఖాతాల నుంచి నగదును మాయం చేసేస్తారు.ఏపీకే ఫైల్ పరిమాణం కొద్ది కేబీల్లోనే ఉంటుంది. కాబట్టి స్టోరేజీలో ఇది పెద్దగా స్పేస్‌ను తీసుకోదు. దీంతో ఇలాంటి ఒక ఫైల్ మన మొబైల్‌లోకి వచ్చినట్టే మనం గుర్తించలేకపోతాం. అంతేగాక ఇది పైకి కూడా కనిపించదు.మీ మొబైల్స్‌లో యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ అయ్యుంటే మాత్రం ఈ ఏపీకే ఫైల్స్ హానికరమైనవని వెంటనే మీరు తెలుసుకోగలరు. అప్పుడు తక్షణమే సదరు ఫైల్స్‌ను డిలేట్ చేయండి.గూగుల్ ప్లే స్టోర్ సూచనలను తప్పక పాటించాలి. డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు ఎలాంటి హెచ్చరికలు వచ్చినా ముందుకు వెళ్లకపోవడమే మంచిది. మొబైల్ ఫోన్‌ను ఎప్పటికప్పుడు రీబూట్ చేసుకోవాలి. బ్యాక్‌గ్రౌండ్ యాప్స్‌ను డిలేట్ చేయాలి. అప్పుడే హ్యాకర్స్‌కు మీ ఫోన్‌తో ఉన్న కనెక్షన్ తెగిపోతుంది.



# బిజినెస్

## గోల్డ్ లోన్ వ్యాపారంలోకి మరో ఎన్‌బీఎఫ్‌సీ..

## గ్రామీణ ప్రాంతల్లో వ్యాపార విస్తరణే ముఖ్యం



భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ఒకటైన ఎల్అండ్‌టీ ఫైనాన్స్ గోల్డ్ లోన్ వ్యాపారంలోకి అడుగుపెట్టబోతుంది. పాల్ మర్చంట్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పీఎంఎఫ్ఎల్) గోల్డ్ లోన్ విభాగాన్ని కొనుగోలు చేయడం ద్వారా గోల్డ్ లోన్ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ గోల్డ్ రంగంలో ఎలాంటి వృద్ధి ఆశిస్తుంది? అలాగే ఆ కంపెనీ లక్ష్యాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఎల్అండ్‌టీ ఫైనాన్స్ కంపెనీ పాల్ మర్చంట్స్ ఫైనాన్స్ జతకట్టడం వల్ల ఈ ఫ్రాంచైజ్ కంపెనీ సెక్యూర్డ్ లోన్ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోకు అదనంగా ఉంటుంది.ఇది మొత్తం క్యాష్ డీల్ అని స్లంప్ సేల్ ప్రాతిపదికన ముగింపు వరకు కొన్ని సర్దుబాట్లతో పాటు రూ. 537 కోట్ల మొత్తాన్ని చెల్లిస్తామని ఎల్ అండ్ టి ఫైనాన్స్ తెలిపింది. అయితే ఈ వ్యాపార బదిలీ 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం నాటికి ముగిసే అవకాశం ఉంది. చండీగఢ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లోని మార్కెట్‌లే టార్గెట్‌గా ఎల్ అండ్ టీ గోల్డ్ లోన్ వ్యాపారం చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎల్ అండ్ టీ ఫైనాన్స్ వద్ద తన శాఖల 24/7 రిమోట్ పర్యవేక్షణ కోసం పూర్తిగా పనిచేసే నెట్‌వర్క్, భద్రతా కేంద్రం ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే దాదాపు 700 మంది ఉద్యోగులతో ఎల్అండ్ టీ ఫైనాన్స్ 130 శాఖలను లాంచ్ చేస్తున్నట్లు కంపెనీ ఫిబ్రవరి 7న రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సందర్భంగా ఎల్‌టీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ %డ% సీఈఓ సుదీప్త రాయ్ మాట్లాడుతూ స్థిరమైన వృద్ధిని, ఆకర్షణీయమైన రాబడిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బంగారు రుణాలను ప్రజలకు విరివిగా అందించడమే తమ లక్ష్మని తెలిపారు. ఎల్ అండ్ టీ ఫైనాన్స్ హోల్డింగ్స్ 2025 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికర లాభం రూ.626.4 కోట్లుగా నమోదైంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే రూ.640 కోట్ల నుంచి 2.1 శాతం తగ్గింది. అలాగే ఈ కంపెనీల లాభం వరుసగా 10 శాతం తగ్గింది. ఎన్‌బీఎఫ్‌సీ మేజర్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 11.4 శాతం పెరిగి రూ.1,833 కోట్ల నుంచి రూ.2,041 కోట్లకు చేరుకుంది. ఎల్ అండ్ టీ స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) గత త్రైమాసికంలో 3.19 శాతం నుంచి 3.23 శాతానికి పెరిగాయి. అయితే నికర ఎన్‌పీఏ 0.97 శాతంగా ఉంది. అలాగే ఈ కంపెనీ వడ్డీ ఆదాయం సంవత్సరానికి 15.1 శాతం పెరిగి రూ.3,306.30 కోట్ల నుంచి రూ.3,806.38 కోట్లకు చేరుకుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి విధులా? జాగ్రత్త మరి..




మనలో కొందరు తప్పని పరిస్థితుల్లో రాత్రి విధులకు వెళ్లాల్సివస్తుంది. అలాంటప్పుడు చుట్టూ ఉన్న పరిసరాలు, మనుషుల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.అవేంటంటే...చెక్ చేయండి.. ఆఫీసులో వాచ్‌మెన్‌లు, సెక్యూరిటీ గార్డులు ఉన్నారా లేరా అనేది పరిశీలించాలి. సీసీటీవీల నిర్వహణ విషయంపైనా దృష్టి పెట్టాలి. అవి ఉన్నా పని చేయనివైతే లాభం లేదు కదా. ఆఫీసులో అత్యవసర అలారం తప్పకుండా ఉండాలి. ఈ అంశాలపై అధికారులతో చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకునే వరకూ పోరాడుతూనే ఉండాలి. బయటకి వెళ్లేందుకు ముందే ఫోన్లో భద్రతా యాప్‌లను ఆన్‌లో పెట్టుకొని వెళితే సరి. సమయానికి ఒక బటన్ నొక్కగానే దగ్గర్లోని పోలీసులకు సమాచారం అందిస్తుంది.రవాణా.. సంస్థ నుంచే వాహనం వస్తే పేచీ లేదు. వాళ్లు వెరిఫికేషన్ చేసి ఉంటారు కనుక భద్రత ఉంటుంది. ప్రైవేట్ వాహనం అయితే మనమే అప్రమత్తంగా ఉండాలి. బండి నెంబరు, డ్రైవర్ ఐడీ వంటివి తప్పని సరిగా తెలుసుకోవాలి. పెప్పర్ స్ప్రే, చిన్న క్లోజ్డ్ నైఫ్ వంటి వస్తువులను మీ బ్యాగులో తప్పకుండా పెట్టుకోవాలి. ప్రయాణంలో ఆపద ముంచుకొస్తే ఏం చేయాలన్నది ముందే ఆలోచించి జాగ్రత్తగా ఉండండి. అత్యవసర పరిస్థితుల్లో ఆ ప్రణాళికను అమలు చేయొచ్చు.చెప్పేయండి.. రాత్రివేళ విధులు సౌకర్యంగా అనిపించకపోయినా.. భద్రత లేదనిపించినా అధికారులతో పని వేళలు మార్చమని అడగండి. మీ భయాలను వారితో చర్చిస్తే మార్చే అవకాశం ఉంటుంది.

## ఇన్ఫెక్షన్లు తగ్గేలా..



సాధారణంగా మహిళలకు మూత్రాశయ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. మధుమేహం ఉన్నప్పుడు, తరచూ యాంటీబయోటిక్స్, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడటం వల్ల కూడా ఈ సమస్య రావొచ్చు.నిర్లక్ష్యం చేస్తే దాని తీవ్రత గర్భాశయం వరకూ చేరుతుంది. అందుకే మొదట్లోనే దీనిపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. నీళ్లను.. మూత్రం తక్కువగా వస్తున్నా, ఆ ప్రాంతంలో మంట అనిపిస్తున్నా శరీరంలో నీటి శాతం తగ్గిందని గ్రహించాలి. నీటిని ఎక్కువగా తీసుకోవాలి. వీలైతే కొబ్బరి నీళ్లు తాగితే మంచిది. యూరిన్ వచ్చినప్పుడల్లా వెళ్లండి. ఆపేందుకు ప్రయత్నించకండి. అప్పటికీ ఇన్ఫెక్షన్లొస్తే డాక్టర్‌ను సంప్రదించండి.ప్రోబయోటిక్స్.. ఇవి శరీరంలోని ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చెడు బ్యాక్టీరియాపై పోరాడేందుకు సాయపడతాయి. కాబట్టి పెరుగు, మజ్జిగ ఎక్కువ మోతాదులో తీసుకోవాలి. డాక్టర్ల సలహా మేరకు ప్రోబయోటిక్ పిల్స్ కూడా తీసుకోవచ్చు.విటమిన్ 'సి' తో.. తాజా పండ్లు తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్ సి అధికంగా ఉండేవైతే ఇంకా మేలు. ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువగా ఉడికించుకొని తినాలి. వేపుళ్లు, మసాలాలకి దూరంగా ఉండాలి. ఇన్‌ఫెక్షన్లు తగ్గేవరకూ పచ్చళ్లు, ఉప్పు, కారం కూడా తక్కువగా తీసుకుంటే మంచిది.

## కాలేయం.. పదిలంగా ఉండాలంటే..!



కాలేయం.. మన శరీర భాగాల్లో అతిముఖ్యమైన అవయవాల్లో ఒకటి. రక్తం శుద్ధి చేయడం దగ్గర్నుంచి జీర్ణక్రియ సాఫీగా సాగడం వరకు..ఇలా వివిధ జీవ క్రియల్లో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే కొన్ని అలవాట్ల కారణంగా కాలేయం ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆ అలవాట్లు చిన్నవే అయినప్పటికీ దీర్ఘకాలంలో కాలేయం పనితీరుపై ప్రభావం చూపిస్తాయని, తద్వారా పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా కొన్ని సందర్భాల్లో మరణానికి సైతం దారి తీసే అవకాశం ఉందని వారు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలేయం ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆ అలవాట్లేంటో మనమూ తెలుసుకొని ఇకనైనా జాగ్రత్తపడదాం రండి..మనకి ఉండే ప్రతి అలవాటు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటుంది. ఈ క్రమంలోనే కొన్ని అలవాట్లు కాలేయం పనితీరుని ప్రభావితం చేయడమే కాకుండా, ఆరోగ్యాన్ని సైతం దెబ్బతీసే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు.నిద్రలేమి..ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రతిఒక్కరూ ఎనిమిది గంటల పాటు ప్రశాంతంగా నిద్రపోవాలి. ఈ మాట చాలాసార్లు వినే ఉంటాం. కానీ ప్రస్తుత లైఫ్‌స్టైల్ కారణంగా నిద్ర సమయం తగ్గడమో లేక గ్యాడ్జెట్స్ కారణంగా అంతరాయాలు ఏర్పడడమో.. ఇలా వివిధ కారణాల వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. అయితే ఇలా సరిపడినంత నిద్ర లేకపోవడం వల్ల కాలేయంపై ఒత్తిడి పడుతుందని, ఫలితంగా దాని పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. కేవలం కాలేయం పైన మాత్రమే కాదు.. మన శరీరంలోని చాలా అవయవాల పనితీరుని నిద్రలేమి ప్రభావితం చేస్తుంది. అందుకే ప్రశాంతమైన నిద్ర ఆరోగ్యానికి చాలా ఆవశ్యకం అని వైద్యులు సూచిస్తారు.

### బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా?

మన శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపించడంలో కూడా కాలేయం ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాంటి లివర్ పనితీరు సక్రమంగా ఉండాలంటే అందుకు ఉదయాన్నే తప్పనిసరిగా అల్పాహారం తీసుకోవడం కూడా ఎంతో ముఖ్యం. కొంతమంది సమయం లేదనో.. లేక ఇతర కారణాల వల్లో ఉదయాన్నే అల్పాహారం తీసుకోవడం స్కిప్ చేస్తుంటారు. కానీ ఇది సరికాదు. పోషకాలతో నిండిన ఆహారపదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవడం తప్పనిసరి. అలాగే అల్పాహారం సమయంలో ప్రాసెస్డ్ ఫుడ్స్, టాక్సిన్లు అధికంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండాలి.

### ప్రతి చిన్నదానికీ మాత్రలా?

తలనొప్పి వచ్చినా సరే.. దగ్గర్లోని ఫార్మసీకి పరుగులు తీయడం.. ట్యాబ్లెట్ వేసుకోవడం.. కొంతమందికి అలవాటు. కానీ ఇలా ప్రతి చిన్న సమస్యకీ వేసుకునే మందులు కూడా కాలేయం పనితీరుని ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వైద్యులు సూచించిన మందులు తగిన మోతాదులో వేసుకోవడమే ఉత్తమం.

### విటమిన్లు అందుతున్నాయా?

బి- కాంప్లెక్స్ విటమిన్లు ఆరోగ్యానికి ఎంతో అవసరం అని అందరికీ తెలుసు. అయితే అవి తగినంత మోతాదులో శరీరానికి అందుతున్నాయో? లేదో? సరిచూసుకొని అవసరమైతే వాటికి ప్రత్యామ్నాయాలు తీసుకోవడం కూడా చాలా అవసరం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి బి విటమిన్స్ చాలా ఆవశ్యకమని వారు సూచిస్తున్నారు. అంతేకాదు.. వీగన్‌గా మారిన వారు బి12 విటమిన్ తగినంత అందుతోందో, లేదో సరిచూసుకోవడం కూడా చాలా ముఖ్యమట! ఇది ఎక్కువగా లభించే గుడ్లు, చేపలు, చీజ్, రొయ్యలు.. వంటి పదార్థాలను తప్పనిసరిగా డైట్‌లో చేర్చుకోవాలని సూచిస్తున్నారు.ప్రొటీన్లు ఎక్కువైతే..మనం తీసుకునే ఆహారపదార్థాల్లో ప్రొటీన్స్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా కాలేయ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలుంటాయని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైందట! అందుకే కేవలం ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలే కాకుండా కార్బోహైడ్రేట్స్ కూడా మోతాదు మించకుండా తీసుకోవడం చాలా అవసరం.ఇవి గుర్తుంచుకోండి.. మూత్రం వచ్చినప్పుడు ఎక్కువ సమయం ఆపుకోకుండా వీలైనంత త్వరగా మూత్రవిసర్జన చేయాలి. ఫలితంగా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోవడం ద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. అతిగా ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరగడం, స్థూలకాయం.. వంటి ఆరోగ్య సమస్యల బారిన పడడం సహజం. అయితే దీనివల్ల కూడా కాలేయం పనితీరు ప్రభావితం అవుతుంది. మనం తీసుకునే ఆహారపదార్థాల్లో చక్కెర అధిక మోతాదులో ఉంటే కాలేయం సరిగ్గా పని చేయదు. కాబట్టి వీలైనంత మితంగానే చక్కెరను డైట్‌లో భాగం చేసుకోవడం మంచిది. సరిపడినంత వ్యాయామం చేయకపోవడం, ఎక్కువగా ఒత్తిడికి గురవ్వడం.. వంటి కారణాలు కూడా కాలేయం ఆరోగ్యాన్ని ప్రభావితం చేసేవే!

# స్పీకర్‌ను సుప్రీంకోర్టు నిర్దేశించగలదా?

- తెలంగాణకు చెందిన 10 మంది ఎమ్మెల్యేల
- అనర్హత పిటిషన్లపై సుప్రీంలో నేడు విచారణ
- ఇప్పటికే ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- సమయం ఇవ్వాలని ఎమ్మెల్యేల వినతి
- 'మణిపూర్ ఎమ్మెల్యేల'పై గతంలో సుప్రీం కోర్టు కీలక తీర్పు
- నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు ఆదేశాలు
- నేడు తెలంగాణ ఎమ్మెల్యేల కేసులో విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్ )

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెసలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరగనుంది. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, ఎం.సంజయ్ కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీపై చర్యలు తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రిట్ పిటిషన్ వేయగా, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిపై చర్యలకు ఆదేశాలివ్వాలని కోరుతూ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ వేర్వేరుగా స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశారు. ఆ మూడు పిటిషన్లను సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కే.వినోద్ చంద్రన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించనుంది. అయితే, బీఆర్ఎస్ ఫిర్యాదుపై లిఖితపూర్వకంగా స్పందించాలని గత మంగళవారం(4న) పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన స్పీకర్ కార్యాలయం.. ఎప్పటిలోగా సమాధానం ఇవ్వాలన్న అంశాన్ని మాత్రం పేర్కొనలేదు.

దీంతో తమకు 3 నుంచి 4 నెలల సమయం ఇవ్వాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఎమ్మెల్యేలు కోరారు. కాగా, నిర్ణీత సమయంలో అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానాలు ఆదేశించవచ్చా? లేదా? అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. నిజానికి వివిధ న్యాయస్థానాల్లో ఈ విషయంపై వేర్వేరు తీర్పులు వచ్చాయి. గతంలో మణిపూర్ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కానీ, మహారాష్ట్ర ఎమ్మెల్యేల కేసులో జస్టిస్ సుభాష్ దేశాయ్, జస్టిస్ ఖోటో హెూల్లోహాన్, జస్టిస్ రాజేంద్రసింగ్ రాణా, జస్టిస్ కే మేఘచంద్రతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మాత్రం అనర్హత పిటిషన్లపై స్పీకర్ హేతుబద్ధ సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించిందే తప్ప నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదు. ఇక, మరో కేసులో అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే బాధ్యతలు స్పీకర్‌కు అప్పగించాలా? లేదా? అన్న విషయంపై పార్లమెంటే పునరాలోచించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

అనర్హత పిటిషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక శాశ్వత ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని, తద్వారా నిష్పాక్షికంగా, వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలని పేర్కొంది. వివిధ కేసుల్లో సుప్రీం కోర్టు వేర్వేరు అభిప్రాయాలు వెల్లడించిన నేపథ్యంలో తెలంగాణ ఎమ్మెల్యేల కేసు విషయంలో ఎలాంటి ఆదేశాలు వెలువడుతాయోనన్న చర్చ సాగుతోంది. కాగా, అనర్హతపై సుప్రీం కోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండు రోజుల క్రితమే ఢిల్లీకి వచ్చి న్యాయ నిపుణులతో భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు న్యాయవాది మోహిత్ రావు నేతృత్వంలో సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడుతో గంటకుపైగా చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ 10 మం ది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని, త్వరలోనే తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ పరోక్ష మద్దతు: మహేశ్ గౌడ్



హైదరాబాద్, ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్ )

లోక్‌సభ ఎన్నికల మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీకి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పోటీ చేయడానికి బీఆర్ఎసకు అభ్యర్థులు కరువయ్యారని, దీంతో ఈ మేరకు ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందన్నారు. ఎలాంటి ఆధారం చూపకుండా బీసీ కులగణన తప్పుల తడకంటూ కేటీఆర్ ఎలా మాట్లాడతారని ఆదివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. లక్ష మందికి పైగా సిబ్బందితో శాస్త్రీయంగా కులగణన సర్వేని నిర్వహించిన కాంగ్రెస్ సర్కారుకు పేరు రావడం భరించలేకే కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు.. రీ సర్వే గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

# కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?

- దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి
- కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?
- జనాభా దామాషాతో పునర్విభజన చేస్తే
- బిమారు రాష్ట్రాలతోనే కేంద్రంలో సర్కారు
- దక్షిణాది రాష్ట్రాల అవసరం ఉండదు
- ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం
- పునర్విభజనలో రాష్ట్రాల్లో ఉన్న సీట్లను 50 పెంచాలి.. దీంతో అన్ని రాష్ట్రాల్లో పెరుగుతాయి
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
- ఈ విధానంతో స్థానిక సంస్థలుగా రాష్ట్రాలు
- ప్రధాని మోదీ అసలు ఉద్దేశం అదే
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

**బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి.**

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్ )

రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజ నకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్ర దేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటిం చినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50% సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రాలపై పెత్తనానికి యత్నం

రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

## పీవీపై బీజేపీ వాట్సాప్ వర్సిటీ ప్రచారం

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హెూంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్‌కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా పని చేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు.

## ప్రజలు మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదు

ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీ య, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు. "ప్రజలు తమ ఓటు వృథా కావొద్దని భావిస్తున్నారు. దాంతో.. రెండు పార్టీల మధ్యే ఎన్నికలు కేంద్రీకృతమవుతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎసకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారం చేసినా.. బీజేపీకి 13% ఓట్లే వచ్చాయి. నిజానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసకు డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. అధికారంలోకి వచ్చింది" అని చెప్పారు. ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందని రేవంత్ అభిప్రాయపడ్డారు. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోదీ పేరుతో ఓట్లడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి పేరుతో ఓట్లడిగితే.. ఓటర్లు అగ్రకులాన్ని చూస్తారు. తాము బీసీలమని, రేవంత్‌కు ఎందుకేయాలని అడుగుతారు. అదే సోని యా పేరుతో ఓట్లడిగితే.. కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం" అని వివరించారు.

## ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీనే లక్ష్యం

తెలంగాణ జీఎస్‌డీపీ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామన్నారు. "తెలంగాణ రా ష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చా ర్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100% నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందులో ఏఐ సిటీ ఉంటుంది. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ నిర్మిస్తున్నాం. దావోసలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేప ట్టాం. మూసీ ఒడ్డున 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నాం. మాకు తీరప్రాంతం లేదు. అందుకే.. డ్రైపోర్టులను నిర్మిస్తాం. వాటిని ఏపీలోని సీపోర్టులతో లింక్ చేస్తాం. హైదరాబాద్ వృద్ధి చెందితే.. తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. రీజనల్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రైల్వేను నిర్మించాలని నిర్ణయించాం. ఇటీవల ఎనర్జీ పాలసీని తీసుకొచ్చి, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో తెలంగాణ తొలిస్థానంలో ఉంది. 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీగా మారుస్తున్నాం. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందంజలో ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినం!

సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దాన్ని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపైనా తీర్మానం చేశామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే ప్రకారం అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, గ్లోబల్ ఏఐ యూసేజ్ నివేదిక ప్రకారం ఏఐలో తామే మొదటి స్థానంలో ఉన్నామని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ టాప్‌లో ఉందని, 2035 కల్లా తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారితే.. అది దేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని ఆయన ప్రశ్నించారు.

# అడవిలో నెత్తుటేర్లు!

- ఛత్తీసగఢ్‌లో ఎన్‌కౌంటర్.. 31 మంది నక్సల్స్ మృతి.. వారిలో 11 మంది మహిళలు
- మృతుల్లో పలువురు అగ్ర నేతలు ఉన్నట్లు సందేహాలు
- తెలుగువారు భాస్కర్, ప్రకాశ్ కూడా ఉన్నట్లు ప్రచారం
- ఇద్దరు జవాన్ల మృతి.. మరో ఇద్దరు జవాన్లకు గాయాలు
- ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో కాల్పులు
- ఇంద్రావతి జాతీయ పార్క్‌లో 3 రాష్ట్రాల నక్సల్స్ సమావేశం
- చుట్టుముట్టిన 650 మంది జవాన్లు.. గంటలపాటు కాల్పులు
- నక్సల్స్‌కు భారీ నష్టం.. 2 నెలల్లో 81 మంది హతం

చర్ల/చింతూరు, ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్ )

ఛత్తీసగఢ్ అడవుల్లో మరోమారు తుపాకీ గర్జించింది. పోలీసులు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో బీజాపూర్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం నెత్తురోడింది. ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఎన్‌కౌంటర్‌లో గ్రనేడ్ లాంచర్లతో మావోయిస్టుల దాడులు.. అధునాతన ఆయుధాలతో జవాన్ల ఎదురుకాల్పులతో అటవీ ప్రాంతం దద్దరిల్లిపోయింది. ఆదివారం రాత్రి కడపటి వార్తలందేసరికి.. 31 మంది మావోయిస్టుల మృతదేహాలు.. పెద్ద సంఖ్యలో ఏకే-47, ఇతర తుపాకులు లభ్యమయ్యాయి. 15 మృతదేహాల వద్ద ఏకే-47, ఆటోమేటెడ్ గన్స్ లభించడంతో.. వారంతా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాలకు చెందిన డివిజనల్, స్టేట్, సెంట్రల్ కమిటీకి చెందిన నేతలు/సభ్యులు అయ్యి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బస్తర్ ఐజీ సుందర్‌దాస్ కథనం ప్రకారం.. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మూడు రాష్ట్రాల మావోయిస్టులు సమావేశమైనట్లు ఉప్పందుకున్న డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు.. ఆదివారం తెల్లవారుజాము నుంచి కూంబింగ్ ప్రారంభించాయి. 650 మంది కూంబింగ్‌లో పాల్గొనగా.. ఉదయం 8 గంటలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో.. రెండు వైపులా కాల్పులు మొదలయ్యాయి. ఆదివారం మధ్యాహ్నానికి 12 మంది నక్సల్స్ మృతిచెందగా.. సాయంత్రానికి ఆ సంఖ్య 31కి చేరింది. వారిలో 11 మంది మహిళలు. కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల కాల్పుల్లో నలుగురు జవాన్లు-డీఆర్జీ హెడ్‌కానిస్టేబుల్ నరేశ్‌ధ్రువ, ఎస్టీఎఫ్ కానిస్టేబుళ్లు వసిత్ రౌతే, గులాబ్ మాండవి, డీఆర్జీ కానిస్టేబుల్ జగ్గు కల్ము తీవ్రంగా గాయపడ్డారు. వారిని హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ఆస్పత్రికి తరలించగా.. నరేశ్‌ధ్రువ, వసిత్ రౌతే చికిత్స పొందుతూ మృతిచెందారు. మిగతా ఇద్దరు జవాన్లకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

## ఒకేచోట.. 3 రాష్ట్రాల నక్సల్స్

గడిచిన ఏడాది కాలంగా వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టుల తరఫున భారీ నష్టం వాటిల్లింది. దీంతో.. ఉన్న క్యాడర్‌ను కాపాడుకుంటూ.. పునర్నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర(గడ్చిరోలి కమిటీ), ఛత్తీసగఢ్(నేషనల్ పార్క్ కమిటీ, మద్దేడు కమిటీ)కు చెందిన మావోయిస్టులు నేషనల్ పార్క్‌లో సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. ఛత్తీసగఢ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. వీరు కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. రాష్ట్రంలో పలు పంచాయతీలతో పాటు.. రాజధాని నగరం రాయ్‌పూర్ మునిసిపల్ ఎన్నికలు జరగనున్నాయి.

# ఆప్ ఓటమి స్వయం కృతమన్న ఆమ్ ఆద్మీ

**కేజ్రీవాల్‌అ వినీతే కొంపముంచిందన్న హజారే**

ముంబయి, ఫిబ్రవరి9 (అక్షరం న్యూస్ )



ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

# ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

- అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది
- ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా
- ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం



శ్రీనగర్,ఫిబ్రవరి9 (అక్షరం న్యూస్ )

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు.

కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.

# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

**హైదరాబాద్,** , ఫిబ్రవరి 09 (అక్షరం న్యూస్ )

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ. .కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్దాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్,



ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్





**సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు**

**మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(( (అక్షరం న్యూస్ )

: రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్దాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేందప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీవ్రాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీవ్రాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీవ్రాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీవ్రాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీవ్రాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీవ్రాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీవ్రాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీవ్రాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీవ్రాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

# చిత్రోదయం

## అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ మనిషి అన్నారు..



“విశ్వక్‌సేన్ సినిమా వేడుకకు వెళ్తున్నారా?’ అని కొందరు నన్ను అడిగితే ఎందుకు వెళ్లకూడదు అని ప్రశ్నించా. ‘అతడు మన మనిషి కాదు బాలకృష్ణ మనిషి. అప్పుడప్పుడు తారక్ అంటుంటాడు’ అని అన్నారు. సినిమా వేడుకకు వెళ్తున్నారా?’ అని కొందరు నన్ను అడిగితే ఎందుకు వెళ్లకూడదు అని ప్రశ్నించా. ‘అతడు మన మనిషి కాదు బాలకృష్ణ మనిషి. అప్పుడప్పుడు తారక్ (%ఝతీఝఎ%) అంటుంటాడు’ అని అన్నారు. వేరే వారిపై అభిమానం ఉండకూడదా? ప్రేమ ఉండకూడదా? అని అడిగా” అని చిరంజీవి అన్నారు. విశ్వక్‌సేన్ హీరోగా రామ్ నారాయణ దర్శకత్వం వహించిన చిత్రం లైలా’. సాహు గారపాటి నిర్మాత. ఈ నెల 14న విడుదల కానుందీ సినిమా. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవి మాట్లాడుతూ “మా అబ్బాయి రామ్‌చరణ్‌కు సూర్య అంటే ఇష్టం. అందుకని నేను వాడి సినిమా ఫంక్షన్స్‌కు వెళ్లకూడదా? కలిసి భోజనం చేయకూడదా? ఇటీవల ఆ కాంపౌండ్.. ఈ కాంపౌండ్ అంటూ ప్రెస్‌మీట్‌లో ఎదురైన ప్రశ్నకు.. ‘మా ఇంటికి కాంపౌండ్ ఉందిగానీ ఫిల్మ్ ఇండస్ట్రీకి లేదు’ అని విశ్వక్ చక్కగా సమాధానం ఇచ్చాడు. నెల్లూరులో మా కజిన్స్ ఎన్టీఆర్, ఏయన్నార్‌ల గురించి మాటలు అనుకుంటూ కొట్టుకునేవారు. హీరోలు మేమంతా బాగానే ఉంటాం. అభిమానులే కొట్టుకుంటారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చాక హీరోల మధ్య స్నేహం ఉండాలని కోరుకున్నా. నేను, నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణ కలిసి కట్టుగా ఉంటాం. ఒకరి ఈవెంట్స్‌కు మరొకరం వెళ్తుంటాం. తరచూ కలుసుకుంటూ ఉంటాం. విశ్వక్.. మన ఇండస్ట్రీలో ఒకడు, మన కుటుంబ సభ్యుడు అని అనుకోవాలి. మా ఇంటి హీరోలంతా కలిసి మెలిసి ఉంటారు. అంతమాత్రాన మా ఇమేజ్‌లు ఏమైనా తక్కువా? ఇప్పుడు ప్రదర్శితమైన ప్రత్యేక వీడియోలో పవన్ కల్యాణ్ పేరు వినిపించగానే మీరంతా కేరింతలు కొట్టారు. అందుకు నేను గర్వపడుతున్నా. ‘పుష్ప 2’ చిత్రం పెద్ద హిట్ అయింది. దానికి గర్విస్తున్నా. ఇండస్ట్రీలో ఏదైనా సినిమా విజయవంతంగా ఆడిదంటే ప్రతి ఒక్కరూ హర్షించాలి. ఎందుకంటే ఒక్క సినిమా వెనుక ఎంతో మంది కష్టం ఉంటుంది. నిర్మాతలకు లాభం వస్తే మళ్లీ సినిమాలు తీయడానికే ఆ డబ్బు పెడుతుంటారు” అని అన్నారు.

## చైతూ నటనపై నాగ్ స్పందన ఇదే..

నాగ చైతన్య నటనపై అనేక విమర్శలు ఉన్నాయి. దీనిని నాగ చైతన్య కూడా అంగీకరించాడు. మరి దీనిపై నాగార్జున ఎలా స్పందించాడో తెలుసా! నాగ చైతన్య నటనపై అనేక విమర్శలు ఉన్నాయి. దీనిని నాగ చైతన్య కూడా అంగీకరించాడు. యాక్టింగ్ అనేది ఒక లెర్నింగ్ ప్రాసెస్.. ఇంప్రూ అవుతోంది అని చెప్పుకొచ్చాడు. ఈ నేపథ్యంలోనే ఆయన ‘తండేల్’ సినిమా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కేవలం బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కావడం మాత్రమే కాకుండా.. చైతన్య పర్ఫామెన్స్ కు కూడా మంచి పేరు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే చైతన్య తండ్రి, నటుడు నాగార్జున ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. తండేల్ సక్సెస్ కావడంతో నాగార్జున పోస్టు చేస్తూ.. “డియర్ చైతన్య.. నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశా. ‘తండేల్’.. సినిమా మాత్రమే కాదు నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం. అక్కినేని అభిమానుల్లారా.. మీరంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారు. మీ ప్రేమ, సపోర్ట్‌కు ధన్యవాదాలు. సాయి పల్లవి కంగ్రాట్స్. దేవిశ్రీ ప్రసాద్.. నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, తండేల్ టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్ గారు, బన్నీ వాసుకు బిగ్ థాంక్స్” అని రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) మత్స్యకారులు కుటుంబానికి చెందిన వారు. చిన్నప్పటి నుంచి ఒకరంటే ఒకరికి ప్రాణం. సముద్రంలో చేపలు పట్టడం రాజు జీవనాధారం. తొమ్మిది నెలలు సముద్రంలో ఉంటే, మూడు నెలలు ఊర్లో ఉంటాడు. ఆ తొమ్మిది నెలలు రాజు, సత్య ఒకరికోసం ఒకరు విరహవేదనతో రగిలిపోతుంటారు. ఫోన్‌లో మాట్లాడే ఒక్క రోజు కోసం నెలంతా ఎదురు చూస్తుంటారు. ఈ దూరం భరించలేని సత్య, వేటకు వెళ్తే ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో అనే భయంతో ఇక ముందు వేటకు వెళ్లవద్దని, ఊళ్లోనే ఉండి ఏదైనా పని చూసుకోమని చెబుతుంది. అలాగే అని మాటిచ్చిన రాజు, మళ్లీ సముద్రంలోకి వేటకు వెళ్లిపోతాడు. దాంతో రాజుపై అలకతో అతనికి దూరమవుతుంది. ఇద్దరి మధ్య మాట మంచి ఏమీ ఉండదు. సముద్రంలో వేటకు వెళ్లిన రాజు.. అతని బృందం22 మంది ప్రయాణించే బోటు తుఫాను తాకిడికి పొరపాటున పాకిస్థాన్ బోర్డర్‌లోకి ప్రవేశిస్తుంది. దాంతో అనుకోని పరిణామాలు ఎదురవుతాయి. పాకిస్థానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. దాంతో సత్య, రాజుల మధ్య దూరం మరింత పెరుగుతుంది. మళ్లీ వారిద్దరూ ఎలా కలిశారు? పాకిస్థాన్ చెర నుంచి ఎలా భయపడ్డారు అనేది కథ.

## హయ్యెస్ట్ పెయిడ్ విలన్‌గా స్టార్ హీరోయిన్..





### కమల్, సేతుపతిలను మించి

ప్రస్తుతం ఆ హీరోయిన్ కెరీర్‌కు పెద్ద డోకా ఎం లేదు. స్టార్ హీరోలతో సినిమాలలో నటిస్తూ మరోవైపు ఓటీటీలలోను యాక్షన్ వెబ్ సిరీస్‌లతో దూసుకుపోతుంది. ఆ స్టార్ హీరోయిన్ విలన్‌గా మారిందంటే.. ఎవరో వయస్సు మీదపడినా నటి అనుకుంటే పెద్ద పొరపాటే. ఆమె ఎవరో విదేశీ నటి కాదు. ప్రస్తుతం హీరోలతో పాటు విలన్లకు కూడా భారీ డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా పాన్ ఇండియా కాన్సెప్ట్ ఊపందుకున్న తర్వాత స్టార్స్ యాక్టర్స్ విలన్లుగా నటించడంతో వారికి విపరీతమైన క్రేజ్ ఏర్పడటంతో పాటు భారీ రెమ్యునరేషన్ ఇచ్చుకోవాల్సి వస్తుంది. కల్కి, జవాన్. యానిమల్ సినిమాల్లో కమల్ హాసన్, విజయ్ సేతుపతి, బాబీ డియోల్ వంటి స్టార్ యాక్టర్స్ నటించి భారీ రెమ్యునరేషన్ కొల్లగొట్టారు. అయితే తాజాగా ఓ హీరోయిన్ కాదు స్టార్ హీరోయిన్ ఇప్పుడు విలన్ గా నటించి అందరికంటే ఎక్కువ రెమ్యునరేషన్ కొల్లగొట్టి సరికొత్త రికార్డ్ సృష్టించనుంది.

ప్రస్తుతం ఆ హీరోయిన్ కెరీర్‌కు పెద్ద డోకా ఎం లేదు. స్టార్ హీరోలతో సినిమాలలో నటిస్తూ మరోవైపు ఓటీటీలలోను యాక్షన్ వెబ్ సిరీస్‌లతో దూసుకుపోతుంది. ఆ స్టార్ హీరోయిన్ విలన్‌గా మారిందంటే.. ఎవరో వయస్సు మీదపడినా నటి అనుకుంటే పెద్ద పొరపాటే. ఆమె ఎవరో విదేశీ నటి కాదు. ఆమె ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటుంది కూడా విదేశీ సినిమాకు కాదు. తెలుగు సినిమాకే. ఎవరని షాక్ అవుతున్నారా? ఆ స్టార్ హీరోయిన్ ఎవరో కాదు. ప్రియాంక చోప్రా. దర్శకుడు రాజమౌళి.. మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న ‘%ూూవీదీ% 29’ సినిమాలో ఆమె విలన్ గా నటిస్తుందట. దీనికోసం ఆమె అక్షరాల రూ. 30 కోట్ల రెమ్యునరేషన్ అందుకోనుందట. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమాలో ఒక విలన్ కు ఇంతా పారితోషకం ఇవ్వలేదు. అంత ఎందుకు ఇప్పటి వరకు ఇంత రెమ్యునరేషన్ ని చాలా మంది స్టార్ హీరోలు కూడా అందుకోకపోవడం గమనార్హం.

### హయ్యెస్ట్ పెయిడ్ విలన్లు వీరే

కమల్ హాసన్: ‘కల్కి’ సినిమాతో విలన్ గా మారిన కమల్ ఈ సినిమా కోసం రూ. 25 కోట్ల రెమ్యునరేషన్ అందుకున్నాడు.

విజయ్ సేతుపతి: షారుఖ్ ఖాన్ ‘జవాన్’ సినిమాలో విలన్ గా నటించిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ఈ సినిమా కోసం రూ. 21 కోట్లు అందుకున్నాడు.

సైఫ్ అలీ ఖాన్: ప్రభాస్ ‘ఆదిపురుష్’ సినిమాలో రావణుడిగా కనిపించడానికి సైఫ్ రూ. 10 కోట్లు ఛార్జ్ చేశాడు.

ఇమ్రాన్ హష్మీ: బాలీవుడ్ బ్యాడ్ ఇమ్రాన్ హష్మీ ‘టైగర్’ ఫ్రాంచైజీలో విలన్‌గా చేసేందుకు రూ. 10 కోట్లు ఛార్జ్ చేస్తున్నాడు.

సంజయ్ దత్: బాలీవుడ్ సీనియర్ యాక్టర్ ప్రస్తుతం సౌత్ సినిమాలో విలన్‌గా మారిన సంజయ్ దత్ ‘కేజీఎఫ్ 2’, ‘లియో’ సినిమాలకు రూ.9-8 కోట్లు ఛార్జ్ చేశాడు.

బాబీ డియోల్: యానిమల్ సినిమాతో బాలీవుడ్ సీనియర్ యాక్టర్ బాబీ డియోల్ లైఫ్ మరోసారి మారిపోయింది. తర్వాత ఒక్కో సినిమాకు బాబీ రూ. 5 నుంచి రూ. 6 కోట్లు ఛార్జ్ చేస్తున్నాడు.

## రాజమండ్రిలో రామ్ పోతినేని క్రేజే వేరు..



ఉస్తాద్ రామ్ పోతినేని అందరివాడు. అటు ఇండస్ట్రీలోనూ, ఇటు ప్రేక్షకులలోనూ అజాత శత్రువుగా ముందుకు వెళ్తున్నారు. ఆయన మీద అభిమానం చూపించే ప్రేక్షకులు అన్ని ప్రాంతాలలోనూ ఉన్నారు. అందుకు ఇవాళ రాజమండ్రిలో చోటు చేసుకున్న దృశ్యం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు ఉస్తాద్ రామ్ పోతినేని (%=ఝఎ ౢాశీ్ఞఱఅవఱ%) అందరివాడు. అటు ఇండస్ట్రీలోనూ, ఇటు ప్రేక్షకులలోనూ అజాత శత్రువుగా ముందుకు వెళ్తున్నారు. ఆయన మీద అభిమానం చూపించే ప్రేక్షకులు అన్ని ప్రాంతాలలోనూ ఉన్నారు. అందుకు ఇవాళ రాజమండ్రిలో చోటు చేసుకున్న దృశ్యం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. రాజమండ్రిలో రామ్ పోతినేనికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. గోదావరి జిల్లాలలో సంప్రదాయం ప్రతిబింబించేలా అరటి పళ్ళతో చేసిన భారీ దండతో వెల్కమ్ చెప్పారు. %=ూూూ%22 లేటెస్ట్ షెడ్యూల్ కోసం రాజమండ్రి వెళ్తే... ఆయనను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇప్పటివరకు ఏ హీరోకి ఇటువంటి ఘన స్వాగతం రాజమండ్రిలో దక్కలేదు. అరటిపళ్ల దండ అందుకున్న మొదటి హీరో రామ్.

మహేష్ బాబు పి దర్శకత్వంలో రామ్ ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ పతాకం మీద నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ ప్రొడ్యూస్ చేస్తున్న చిత్రమిది. లేటెస్ట్ షెడ్యూల్ సోమవారం రాజమండ్రిలో ప్రారంభం అవుతుంది. దీనికోసం సుమారు 15 ఏళ్ల తర్వాత గోదావరి జిల్లాలలో అడుగుపెట్టారు రామ్. ఇంతకుముందు ‘రామ రామ కృష్ణ కృష్ణ’ సినిమా చిత్రీకరణ గోదావరి జిల్లాలలో చేశారు. అప్పటికి ఇప్పటికీ గోదావరి ప్రజలలో రామ్ మీద అభిమానం బాగా పెరిగింది. ఈ సినిమాలో రామ్ పోతినేని జంటగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు.



## ప్రజారాజ్యం జనసేనగా మారింది..




ప్రజారాజ్యం.. జనసేనగా రూపాంతరం చెందింది అందుకు ఆనందంగా ఉంది. అప్పుడు కరాటే రాజుకి అవకాశం ఇచ్చా. కానీ, పరిస్థితులు మారాయి’ “విశ్వక్ తండ్రి కరాటే రాజు ‘ప్రజారాజ్యం’ (%ూతీఝయిఝతీఝయిఝఎ%) సమయంలో రాజకీయంగా కీలకంగా ఉండేవారు. ఆయన ఎప్పటి నుంచో నాకు తెలుసు అంటూ చిరంజీవి %జష్ట్రఱతీఝఅయివవజఱ%) ప్రజారాజ్యం పేరు ప్రస్తావించగానే అభిమానులు విపరీతంగా కేరింతలు కొట్టారు. ఆపై ఆయన మాట్లాడుతూ ప్రజారాజ్యం.. జనసేనగా (%జ్ఞుఅఝంవఝ%) రూపాంతరం చెందింది అందుకు ఆనందంగా ఉంది. అప్పుడు కరాటే రాజుకి అవకాశం ఇచ్చా. కానీ, పరిస్థితులు మారాయి” అని ఆ రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరు. విశ్వక్‌సేన్ హీరోగా నటించిన చిత్రం ‘లైలా’. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన వేడుకకు చిరంజీవి ముఖ్య అతిథిగా, దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. చిరంజీవి మాట్లాడుతూ “ఈ సినిమా ట్రైలర్ చూశాక ఎక్కడో దాగున్న కోరికలు పైకొచ్చాయి. లేడీ గెటప్పులో విశ్వక్ బాగున్నాడు. నిజంగా విశ్వక్ అమ్మాయి అయి ఉంటే గుండె జారి గల్లంతు అయ్యేదేమో. లేడీ గెటప్పులో నేను ఓ సినిమా చేశా, రాజేంద్ర ప్రసాద్ ఓ సినిమాలో చేశాడు. అవన్నీ బాగా ఆడాయి. ఈ సినిమా కూడా తప్పకుండా హిట్ అవుతుంది. విశ్వక్‌సేన్ ఇండస్ట్రీలో జెండా పాతాలి.” అని చిరంజీవి అన్నారు.

# డిప్యూటీ సీఎం కాదు.. సీఎం పీకే




పీకేని సీఎం పీకే చేసేశారు. దీని వెనుక ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. షాక్ అవుతున్నారా!? ఇంతకు ఏం జరిగిందంటే..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్(%ూూశాఖ%) ఎక్కడికెళ్లినా సీఎం, సీఎం అనే స్లోగన్స్ వినిపిస్తుంటాయి. ఆయన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్న.. ఆయన అభిమానులు మాత్రం సీఎం, సీఎం అంటూ అనేక వేదికలపై రచ్చ చేసిన సందర్భాలు కోకొల్లలు. వీటికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు స్వయంగా పవన్ కళ్యాణ్ అనేక సార్లు ప్రయత్నించినా.. విఫలమయ్యారనే చెప్పాలి. ఇదిలా ఉండగానే సీఎం పీకే అనే ఓ అనౌన్స్‌మెంట్ సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇంతకు ఏం జరిగిందంటే.. 'సీఎం పీకే' ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ టాపిక్. సడెన్ గా ఈ టాపిక్ వైరల్ ఎందుకు అయ్యిందంటే.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ ఆహా(%ూష్ట్రు%) తాజాగా 'సీఎం పీకే' అనే అనౌన్స్‌మెంట్ ఇచ్చింది. దీనికి క్యాప్షన్‌గా మోస్ట్ పవర్ ఫుల్ ఎంటర్టైన్మెంట్ త్వరలోనే మీ ముందుకు రానుందంటూ రాసుకొచ్చింది. దీనికి సంబంధించిన ఏ ఇతర వివరాలను జోడించలేదు. దీంతో ఇది సినిమానా? సిరీసా? అనే క్లారిటీ రాలేదు. దీనికి సీఎం పీకే అనే టైటిల్ పెట్టడం మాత్రం విపరీతమైన బజ్ కు కారణమవుతోంది. మరోవైపు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో పాటు 'హరిహర వీరమల్లు' షూట్‌లోనూ ఆయన పాల్గొంటున్నట్లుగా ఇటీవల వార్తలు వచ్చాయి. పవన్ కళ్యాణ్ పాల్గొనే ఆఖరి షెడ్యూల్ బుధవారం నుండి ప్రారంభం అవుతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. కానీ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న ఆయన.. ఈ సినిమా షూటింగ్‌లోనూ పాల్గొనే అవకాశం లేదని తెలుస్తుంది. అందులోనూ చాలా కీలక సన్నివేశాలు చిత్రీకరణ జరపాల్సి ఉండటంతో, పవన్ కళ్యాణ్ ఆరోగ్యం అందుకు సహకరించదని, ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని డాక్టర్స్ సూచించినట్లుగా సమాచారం.

## దీప్తికి యూపీ వారియర్స్ పగ్గాలు



న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ తమ సారథిగా ఆల్‌రౌండర్ దీప్తి శర్మను ఎంపిక చేసింది. ఈమేరకు ఆదివారం ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ అలీసా హీలీ (ఆస్ట్రేలియా) పాదం గాయంతో ఈసారి డబ్ల్యూపీఎల్ నుంచి వైదొలగింది. దాంతో హీలీ స్థానంలో 27 ఏళ్ల దీప్తిని నియమించింది. అలీసా స్థానంలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ చినెలీ హెన్రీని జట్టులోకి యూపీ తీసుకుంది.

## 'రెండు'కు ఆస్ట్రేలియా



ఆస్ట్రేలియా వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా (69.44 పాయింట్ల శాతం) అగ్రస్థానంలో నిలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ తొలి బెర్త్‌ను ఖరారు చేసుకొంది. ఇప్పుడు ఆసీస్ (67.54 పాయింట్ల శాతం) రెండో స్థానంలో నిలిచి 2023-25 సైకిల్‌ను ముగించింది. భారత్‌పై 3-1తో సిరీస్ నెగ్గినప్పుడే ఆసీస్ కూడా డబ్ల్యూటీసీ బెర్త్‌ను దక్కించుకొంది. జూన్ 11 నుంచి లార్డ్స్‌లో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆసీస్ తలపడనుంది.

# క్రీడోదయం

# సిరీస్ కైవసం

## ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో భారత్ విజయం..

ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో గెలిచిన భారత్ వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. కటక్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. మూడు మ్యాచుల సిరీస్‌లో వరుసగా రెండో విజయాన్ని అందుకుని ఓ మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. రోహిత్ సెంచరీకి తోడు సిరీస్ కూడా సొంతం కావడంతో టీమిండియా అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.






### ఫామ్‌లోకి వచ్చిన హిట్‌మ్యాన్.. ఇంగ్లండ్‌పై కళ్లుచెదిరే సెంచరీ!

తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ టీం 49.5 ఓవర్లలో 304 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన టీమిండియాకు రోహిత్ శర్మ దూకుడుగా ఆడి శుభారంభాన్ని ఇచ్చాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులో 119 పరుగులు చేశాడు. 76 బంతుల్లోనే శతకం బాది పలు రికార్డులు సొంతం చేసుకున్నాడు. ఇక మరో స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ 5 పరుగులకే వికెట్ కోల్పోయినా శ్రేయాస్ అయ్యర్ (44), అక్షర్ పటేల్ (41లి) టీంను విజయతీరాలకు చేర్చారు. ఇంగ్లండ్ బౌలర్ ఓవర్టన్ రెండు వికెట్లు తీసి టీమిండియాను నిలువరించే ప్రయత్నం చేసినా అంతిమంగా భారత్ విజయం దక్కించుకుంది.

ఇంగ్లండ్ బ్యాటర్లలో ఓపెనర్ బెన్ డకెట్ 56 బంతుల్లో 10 ఫోర్లతో 65 పరుగులు చేశాడు జోరూట్ 72 బంతుల్లో 69 పరుగులు చేశాడు. హ్యారీ బుక్ 31 పరుగులు, ఫిల్ సాల్ట్ 26 పరుగులు జోస్ బట్లర్ 34 పరుగులతో ఇంగ్లాండ్ స్కోర్ 300 దాటింది భారత బౌలర్లలో రవీంద్ర జడేజా మూడు వికెట్ తీసి ఇంగ్లాండ్ బ్యాటర్‌ల స్పీడ్ కు బ్రేకులు వేశాడు. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరగనుంది.



## కపిల్‌దేవ్‌లా గిల్.. ఇది చూసి తీరాల్సిన క్యాచ్



ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. లెజెండ్ కపిల్‌దేవ్‌ను అతడు గుర్తుచేశాడు. టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ఎప్పుడూ బ్యాటింగ్‌లోనే అదరగొడుతుంటాడు. అలాంటోడు ఇవాళ ఫీల్డింగ్‌లో దుమ్మురేపాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో గ్రౌండ్‌లో చురుగ్గా కదిలాడు గిల్. ఇదే క్రమంలో ప్రత్యర్థి స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 30వ ఓవర్‌లో యువ పేసర్ హర్షిత్ రాణా వేసిన స్లో బాల్‌ను గట్టిగా కొట్టేందుకు ప్రయత్నించాడు బ్రూక్. సరిగ్గా టైమ్ కాకపోవడంతో బంతి గాల్లోకి లేచింది.

### మెరుపు వేగంతో పరిగెత్తుతూ..

బంతి గాల్లోకి లేవగానే మిడాఫ్‌లో ఉన్న గిల్ పరుగు అందుకున్నాడు. వేగంగా పరిగెత్తుతూ బంతిని సమీపించాడు. బాల్ కింద పడుతుండటంతో అదే వేగంలో డైవ్ చేసి అందుకున్నాడు. కింద పడినా బంతిని మాత్రం అలాగే హోల్డ్ చేశాడు. ఆఖరి క్షణం వరకు బంతి మీద దృష్టి మరల్చలేదు. అలాగే డైవ్ చేసినప్పుడు తన బాడీని బ్యాలెన్స్ చేశాడు. వెనక్కి పరిగెత్తుతూ అతడు పట్టిన ఈ క్యాచ్‌తో ఒక్కసారిగా 1983 వరల్డ్ కప్‌లో దిగ్గజం కపిల్ దేవ్ అందుకున్న బ్యాక్ రన్నింగ్ క్యాచ్‌ను నెటిజన్స్ గుర్తుచేసుకుంటున్నారు. ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇప్పుడు ఆ జట్టు 38 ఓవర్లలో 3 వికెట్లకు 217 పరుగులతో ఉంది బట్లర్ సేన. జో రూట్ (50 నాటౌట్), జోస్ బట్లర్ (33 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఆ టీమ్ జోరు చూస్తుంటే అలవోకగా 300 పరుగుల మార్క్‌ను చేరుకునేలా ఉంది. భారత బౌలర్లు ఏ మేరకు ప్రత్యర్థిని అడ్డుకుంటారో చూడాలి.

## ఫామ్‌లోకి వచ్చిన హిట్‌మ్యాన్.. ఇంగ్లండ్‌పై కళ్లుచెదిరే సెంచరీ!



ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో రోహిత్ శర్మ పరుగుల వరద పారించాడు. 76 బంతుల్లో సెంచరీ చేసి పలు రికార్డులు బద్దలకొట్టాడు. సిక్సులు, ఫోర్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడే హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చేశాడు. గత ఏడాదిగా సరైన స్కోర్ చూడక డీలా పడ్డ అభిమానుల్లో కొత్త జోష్ నింపుతూ ఇంగ్లండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌లో సెంచరీ బాది సార్థక నామధేయుడని మరోసారి రుజువు చేసుకున్నాడు. కటక్ వేదికగా జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో బరిలోకి దిగిన రోహిత్ (119బీ 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులు) కేవలం 76 బంతుల్లో శతకాన్ని నమోదు చేసి వన్డేల్లో 32 సెంచరీ సాధించాడు. ఈ సెంచరీతో రోహిత్ పలు రికార్డులు సొంతం చేసుకున్నాడు. ఈసారి మొత్తం ఏడు సెక్సులు బాదిన హిట్‌మ్యాన్ వన్డేల్లో అత్యధిక సిక్సులు (338) బారిన రెండో ఆటగాడిగా ఉన్నాడు. అంతుకుముందు, రెండో స్థానాన్ని వెస్టిండీస్ బ్యాటర్ క్రిస్ గేల్‌తో రోహిత్ పంచుకోగా తాజా సిక్సుల పరంపరతో గేల్‌ను వెనక్కు నెట్టినట్టైంది. ఇక 351 సిక్సులతో పాకిస్థానీ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీదీ తొలి స్థానంలో ఉన్నాడు.ఇక ఇంటర్నేషనల్ మ్యాచుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా రోహిత్ శర్మ రాహుల్ ద్రావిడ్‌ను అధిగమించి మూడో స్థానంలో నిలిచాడు. 100 సెంచరీలతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండుల్కర్ మొదటి స్థానంలో ఉండగా, కింగ్ కోహ్లీ 81 సెంచరీలు చేసి రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ మళ్లీ ఇన్నాళ్లకు ఫామ్‌లోకి రావడంతో అభిమానుల్లో సంబరం అంబరాన్ని అంటింది. త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పరుగుల వరద తప్పదన్న అంచనాలు ఊపందుకున్నాయి.

## టీమిండియాను రెచ్చగొడుతున్న పాక్ ప్రధాని..

చాంపియన్స్ ట్రోఫీ-2025కి అంతా రెడీ అవుతోంది. మరో 10 రోజుల్లో మెగా టోర్నీ మొదలవనుంది. దీంతో అన్ని జట్లు సన్నాహకాల్లో బిజీగా ఉన్నాయి. ఈ తరుణంలో ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.క్రికెట్ లవర్స్ ఫోకస్ క్రమంగా చాంపియన్స్ ట్రోఫీపై వెళ్తోంది. మరో 10 రోజుల్లో ఈ మెగా టోర్నీ స్టార్ట్ కానుంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న ఈ ఐసీసీ టోర్నీలో విజేతగా నిలవాలని అన్ని జట్లు భావిస్తున్నాయి. ఎలాగైనా ట్రోఫీని ఎగరేసుకుపోవాలని చూస్తున్నాయి. సొంత దేశంలో టోర్నీ జరుగుతున్నందున కప్పు కొట్టేయాలని పాక్ ప్లానింగ్‌తో ఉంది. ఇందులో తప్పేం లేదు. కానీ ఆ దేశ ప్రధాన మంత్రి షెహ్‌బాజ్ షరీఫ్ భారత్‌ను లక్ష్యంగా చేసుకొని సంచలన వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదంగా మారింది. రోహిత్ సేనను ఓడించడమే తమ టార్గెట్ అంటూ రెచ్చగొట్టారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609